Title Code:T/TG/2024/0625/0392/884

వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

గురువారం, జూలై 17, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

‘ఆగస్టు ఒకటిన మాకు డబ్బే డబ్బు’: ట్రంప్ కీలక వ్యాఖ్యలు

వాషింగ్టన్ డీసీ: అమెరికా విధించిన సుంకాల గడువు తరుముకొస్తున్న తరుణంలో అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశం తమతో ఒప్పందం కుదుర్చుకునేందుకు చేరువలో ఉందని ప్రకటించారు. బహ్రెయిన్ క్రౌన్ ప్రిన్స్ సల్మాన్ బిన్ హమద్ బిన్ ఇసా అల్ ఖలీఫాతో జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు ఒకటి తమకు ఒక ముఖ్యమైన రోజు కానున్నదని, ఆ రోజున తమ దేశానికి పెద్దమొత్తంలో డబ్బు వస్తుందని ట్రంప్ పేర్కొన్నారు.

జలవివాదాలపై కమిటీ

రెండు రాష్ట్రాల నిపుణులు, అధికారులతో ఏర్పాటు..
21లోగా నియామకం

రిజర్వాయర్ల జాయింట్ల వద్ద టెలిమెట్రీలకు సుముఖం

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఏపీకి తరలింపు

గోదావరి బోర్డు హైదరాబాద్‌లో కొనసాగింపు

శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు ఏపీ అంగీకారం

రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీలో నిర్ణయాలు

న్యూఢిల్లీ/హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లోని కృష్ణా, గోదావరి నదులకు సంబంధించి జలవివాదాల పరిష్కారానికి ముందడుగు పడింది. రెండు రాష్ట్రాల్లోని ప్రాజెక్టుల సమస్యల సమగ్ర పరిష్కారానికిగాను కమిటీని నియమించాలని నిర్ణయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అధికారులు, సాంకేతిక నిపుణులతో ఈ కమిటీని ఈ నెల 21లోగా నియమించనున్నారు. ఈ మేరకు బుధవారం న్యూఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో జరిగిన రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. పోలవరం– బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు, కృష్ణా, గోదావరి జలాలకు సంబంధించి 13 అంశాలు ఎజెండాగా నిర్వహించిన ఈ సమావేశానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబునాయుడు.. నీటి పారుదల శాఖ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ అధికారులు

(మిగతా 2వ పేజీలో)

‘బనకచర్ల’ను ఏపీ ప్రస్తావించలేదు..

మేం ఆపమనలేదు

- ఢిల్లీలో జలశక్తి మంత్రి వద్ద భేటీ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి
- తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ ఏర్పాటు చేసేలా చేయడం, జల వివాదాల పరిష్కారానికి కమిటీ వేసేలా చేయడం తెలంగాణ సాధించిన విజయం
- టెలీమెట్రీ ఏర్పాటు, శ్రీశైలం మరమ్మతులకు ఏపీని ఒప్పించడం కూడా రాష్ట్రం సాధించిన విజయమే
- పార్లమెంటులో చేసిన చట్టాలకే నిబద్ధత లేదు
- కేంద్రం ఏర్పాటు చేసే కమిటీపై నమ్మకంతో ముందుకు వెళ్తాం
- ఇది కేవలం అనధికార భేటీ మాత్రమే అన్న ముఖ్యమంత్రి

న్యూఢిల్లీ: కేంద్ర జలశక్తి శాఖ మంత్రి ఆధ్వర్యంలో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో బనకచర్ల అంశమే ప్రస్తావనకు రాలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ‘బనకచర్ల ప్రాజెక్టును కడతామని ఏపీ వాళ్లు ప్రస్తావిస్తే కదా.. మేము ఆపమంటూ అభ్యంతరం తెలిపేది..’ అని సీఎం అన్నారు. అయినా బనకచర్లపై ఇప్పటికే తెలంగాణ అభ్యంతరాలు తెలియజేసిందని, ఆ ప్రాజెక్టుపై పలు కేంద్ర ప్రభుత్వ సంస్థలు కూడా అభ్యంతరాలు తెలిపాయని చెప్పారు. ఇది కేవలం అనధికార (ఇన్‌ఫార్మల్) భేటీ మాత్రమే అన్న రేవంత్‌రెడ్డి.. ఇద్దరు సీఎంలతో ఈ భేటీని నిర్వహించేలా చేయడం, ఇరు రాష్ట్రాలకు సంబంధించిన జల వివాదాల పరిష్కారానికి కమిటీ వేసేలా చేయడం.. తెలంగాణ సాధించిన

(మిగతా 2వ పేజీలో)

మురళీధర్‌రావు.. చంచల్‌గూడ జైలుకు తరలింపు

తెలంగాణకు అలర్ట్.. 2 రోజుల పాటు భారీ వర్షాలు

వచ్చే నెలలో మోదీ చైనా పర్యటన!

గల్వాన్ లోయ ఘర్షణ తర్వాత తొలిసారిగా చైనాకు..

షాంఘై సహకార సంస్థ సదస్సుకు హాజరు కానున్న ప్రధాని

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ వచ్చే నెలలో చైనాలో పర్యటించబోతున్నారు. ఆగస్టు 31, సెప్టెంబర్ 1వ తేదీల్లో చైనాలోని తియాంజిన్ నగరంలో జరిగే షాంఘై సహకార సంస్థ(ఎస్సీఓ) సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారని సమాచారం. 2020 జూన్‌లో జరిగిన భారత్, చైనా

(మిగతా 2వ పేజీలో)

వాయనాడ్ కాఫీకి విశిష్ట గుర్తింపు

కేంద్ర ప్రభుత్వ ఓడీఓపీ కార్యక్రమంలో వ్యవసాయ విభాగంలో గుర్తింపు

హర్షం వ్యక్తం చేసిన ప్రియాంక గాంధీ

వాయనాడ్ లోక్ సభ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రియాంక

వాయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకా గాంధీ, కేరళలోని వాయనాడ్ జిల్లాకు చెందిన జిఐ-ట్యాగ్ రోబస్టా కాఫీకి కేంద్ర ప్రభుత్వ ‘ఒక జిల్లా – ఒక ఉత్పత్తి’ (వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్–ఓడీఓపీ) కార్యక్రమంలో వ్యవసాయ విభాగంలో గుర్తింపు లభించినట్లు ఎక్స్‌లో ప్రకటించారు. కేరళలో ఈ గౌరవం పొందిన మొదటి ఉత్పత్తిగా వాయనాడ్ కాఫీ నిలిచిందని తెలిపారు. ఈ గుర్తింపు వయనాడు రైతుల కష్టానికి, నాణ్యమైన కాఫీ ఉత్పత్తికి నిదర్శనమని ఆమె వివరించారు. ఇది వాయనాడ్ గర్వించే విషయని సంతోషం వ్యక్తం చేశారు.

బొగ్గు గనులపై కాంగ్రెస్, బీజేపీ కుట్రలు

సింగరేణి కార్మిక నేతల సమావేశంలో కేటీఆర్ వెల్లడి

కార్మికుల సమస్యలపై పోరాటానికి కార్యాచరణ

త్వరలో సింగరేణి కార్మికులతో విస్తృత సమావేశం

హైదరాబాద్: తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కార్యకలాపాలను ఇకపై సంఘం వ్యవస్థాపక సభ్యుడు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పార్టీ పక్షాన ఇన్‌చార్జిగా పర్యవేక్షిస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సింగరేణి ప్రాంతానికి చెందిన పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు,

(మిగతా 2వ పేజీలో)

వర్షాకాల సమావేశాల్లో 12 బిల్లులు

జస్టిస్ వర్మపైన అభిశంసన తీర్మానం కూడా

21 నుంచి ఆగస్టు 21దాకా సమావేశాలు

న్యూఢిల్లీ: వచ్చేవారం మొదలవుతున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో 12 బిల్లులకు ఆమోద ముద్ర వేయించుకోవాలని మోదీ ప్రభుత్వం భావిస్తోంది. వీటిలో కొన్ని ఇప్పటికే ప్రవేశపెట్టినవి కాగా.. సుపరిపాలన ద్వారా క్రీడల్లో నైతిక ఆచరణలు, భౌగోళిక వారసత్వ ప్రదేశాలు, అవశేషాల పరిరక్షణ బిల్లు సహా 8 బిల్లులు కొత్తగా రానున్నాయని లోక్‌సభ సచివాలయం అంతర్గత బులెటిన్‌లో పేర్కొంది. ఆదాయ పన్ను సవరణ బిల్లు, ప్రస్తుత సాంకేతిక శకానికి వర్తించని పురాతన నిబంధనల తొలగింపునకు జన విశ్వాస్ సవరణ

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే
జనగాత్రం - మనక్షేత్రం
గురువారం,
జూలై 17, 2025

బొగ్గు గనులపై కాంగ్రెస్, బీజేపీ కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రులతో సమన్వయం చేసుకుంటూ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలు నిర్వహించాలన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం టీబీజీకేఎస్ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కొప్పుల ఆధ్వర్యంలో సంఘం కార్యకలాపాలను ముందుకు తీసుకుపోవడంతోపాటు కార్మికుల సమస్యలపై పోరాటం చేయాలన్నారు. సింగరేణి బొగ్గు గనులపై కాంగ్రెస్, బీజేపీ కలిసి చేస్తున్న కుట్రలపై గళమెత్తాలని పిలుపునిచ్చారు. పార్టీకి అనుబంధంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ద్వారా సింగరేణి కార్మికుల హక్కుల కోసం ఉద్యమించాలన్నారు. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేంత వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఈ భేటీలో నిర్ణయించారు. కార్మికులకు ప్రభుత్వం చేసే అన్యాయాలపై పోరాడేందుకు పార్టీ లీగల్ సెల్ అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో త్వరలో విస్తృతస్థాయి సమావేశం ఉంటుందని ప్రకటించారు. దేశంలోని ప్రముఖ జర్నలిస్టులు, మేధావులు, రాజకీయ నాయకులు ప్రతిష్టాత్మక 'టాక్ జర్నలిజం 2025'కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా కేటీఆర్‌కు ఆహ్వానం అందింది. ఈ నెల 19, 20 తేదీల్లో రాజస్తాన్‌లోని జైపూర్ వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది. దక్షిణ భారత రాజకీయాల్లో ప్రజాస్వామ్య ప్రాతినిధ్యాన్ని బలంగా వినిపిస్తున్న, విజన్ ఉన్న వినూత్న నాయకుడిగా పేరు తెచ్చుకున్న కేటీఆర్‌ను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు ఆహ్వాన లేఖలో పేర్కొన్నారు. మీడియా రంగంలోని మార్పులు, ధోరణులు, సవాళ్లపై చర్చించేందుకు దేశ విదేశాలకు చెందిన జర్నలిస్టులు కలుసుకునే వేదికగా 'టాక్ జర్నలిజం'నిలుస్తోంది. గతంలో సచిన్ పైలట్, అసదుద్దీన్ ఒవైసీ, సుబ్రమణ్య స్వామి, జీవీఎల్ నరసింహారావు, రాఘవ్ చద్దా, డి.రాజా, ప్రియాంకా చతుర్వేది తదితరులు పాల్గొన్నారు. ఈసారి కేటీఆర్ తన ప్రసంగంలో ప్రాంతీయ అసమానతలు, సమాఖ్య విధానం, మారుతున్న భారత రాజకీయాల దిశ వంటి అంశాలను ప్రస్తావించనున్నారు.

వచ్చే నెలలో మోదీ చైనా పర్యటన!

(మొదటి పేజీ తరువాయి)

జవాన్ల భీకర ఘర్షణ తర్వాత మోదీ చైనాకు వెళ్తుండడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఆయన చివరిసారిగా 2019లో చైనాలో పర్యటించారు. గల్వాన్ లోయ ఘటన తర్వాత భారత్%-%చైనా ద్వైపాక్షిక సంబంధాలు క్షీణించాయి. సంబంధాలు పునరుద్ధరించుకోవాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ విషయంలో మోదీ చైనా పర్యటన కీలకమైన ముందడుగు అవుతుందని దౌత్య నిపుణులు అంచనా వేస్తున్నారు. మోదీ చైనా పర్యటన సందర్భంగా చైనా అధినేత షీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉంది. చైనాలో ఎస్సీఓ సదస్సు నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ సహా సభ్యదేశాల అధినేలతో మోదీ భేటీ అవుతారు. చైనా పర్యటన కంటే ముందు ప్రధానమంత్రి జపాన్‌లో పర్యటిస్తారని సమాచారం. మోదీ ప్రధానమంత్రి హోదాలో ఇప్పటిదాకా ఐదు సార్లు చైనాలో పర్యటించారు. దేశ విదేశాల్లో షీ జిన్‌పింగ్‌తో 18 సార్లు సమావేశమయ్యారు. మరోవైపు భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ మంగళవారం చైనా అధినేత జిన్‌పింగ్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. భారత్%-%చైనా సంబంధాలపై వారు చర్చించారు.

వాయనాడ్ కాఫీకి విశిష్ట గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

ఓడీఓపీ కార్యక్రమం ప్రతి జిల్లా నుంచి ఒక ప్రత్యేక ఉత్పత్తిని గుర్తించి, బ్రాండ్‌గా ప్రమోట్ చేస్తూ స్థానిక ఆర్థిక వృద్ధిని లక్ష్యంగా చేస్తుంది. వాయనాడ్ కాఫీ, తన ప్రత్యేక రుచి, నాణ్యతతో జిఐ ట్యాగ్‌ను కలిగి ఉంది. ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితులు, సాంప్రదాయ సాగు పద్ధతులు దీని విజయానికి కారణం. నెదర్లాండ్స్‌కు ఎగుమతి చేసిన శాంపిల్స్ 88, 86 కప్ స్కోర్లతో స్పెషలిటీ కాఫీగా గుర్తింపు పొందాయి. కేరళ ప్రభుత్వ 'క్లైమేట్ స్మార్ట్ కాఫీ ప్రాజెక్ట్' దీనికి తోడ్పాటునిచ్చింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 'వాయనాడన్ రోబస్టా' బ్రాండ్‌ను అంతర్జాతీయ మార్కెట్‌లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతున్నాయి. చిన్న రైతులకు శిక్షణ, నాణ్యత మెరుగుదలపై అవగాహన కల్పిస్తోంది. వాయనాడ్ లో 80 శాతం చిన్న-స్థాయి రైతులు ఈ ప్రాజెక్ట్ ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఈ ఓడీఓపీ గుర్తింపు వాయనాడ్ రైతులకు, ఆర్థిక వ్యవస్థకు ఒక మైలురాయి. 'వాయనాడ్ కాఫీ పార్క్' ప్రాజెక్ట్ చిన్న, గిరిజన, మహిళా రైతులకు మరిన్ని అవకాశాలను సృష్టిస్తోంది. ఈ విజయం వాయనాడ్ కాఫీని గ్లోబల్ స్పెషాలిటీ మార్కెట్‌లో స్థాపించడంతో పాటు, పర్యావరణ స్థిరత్వాన్ని, జీవవైవిధ్య సంరక్షణను ప్రోత్సహిస్తుంది.

వర్షాకాల సమావేశాల్లో 12 బిల్లులు

(మొదటి పేజీ తరువాయి)

బిల్లు(2025), వివిధ క్రీడాసంస్థల్లో జవాబుదారీతనం కోసం జాతీయ క్రీడల పరిపాలన బిల్లు(2025), 1908నాటి భారతీయ రేవుల చట్టం స్థానంలో నూతన బిల్లు (2025), మర్చెంట్ షిప్పింగ్ బిల్లు (2024), ప్రపంచ యాంటీ డోపింగ్ సంస్థ నియమాళికి అనుగుణంగా జాతీయ డోపింగ్ వ్యతిరేక సవరణ బిల్లు(2025), గనులు, ఖనిజాల అభివృద్ధి, క్రమబద్ధీకరణ బిల్లు (2025), ట్యాక్సేషన్ చట్టాల సవరణ బిల్లు(2025), గోవా అసెంబ్లీలో ఎస్టీలకు ప్రాతినిధ్యం కల్పించే బిల్లు, సముద్రమార్గాన వస్తు రవాణా బిల్లు (2024), గువాహటి ఐఐఎంను చట్టంలో చేర్చేందుకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సవరణ బిల్లులను ఉభయసభల్లో చర్చించి ఆమోదం తీసుకోవాలని ప్రభుత్వం సంకల్పించింది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు సిటింగ్ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మను అభిశంసించే తీర్మానం కూడా పార్లమెంటు ముందుకు రానుంది. ఈ నెల 21న ఉభయ సభలు ప్రారంభం కానున్నాయి. ఆగస్టు 21న సమావేశాలు ముగుస్తాయి.

పహల్గాంపై సర్కారుతో కాంగ్రెస్ ఢీ

పహల్గాంలో ఉగ్రవాద దాడి, ఆపరేషన్ సిందూర్, సోమవారం నుంచి ప్రారంభం కానున్న ఓటర్ల జాబితాల సవరణ వ్యవహారాలపై పార్లమెంటులో మోదీ ప్రభుత్వాన్ని ఇరుకునపడేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఆ పార్టీ పార్లమెంటు వ్యూహ కమిటీ గత మంగళవారం కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) చైర్‌పర్సన్ సోనియాగాంధీ నివాసంలో జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఉభయసభల్లో ప్రతిపక్ష నేతలు రాహుల్‌గాంధీ, ఖర్గే, రాజ్యసభలో ఉపనేత ప్రమోద్ తివారీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఈ భేటీలో పాల్గొన్నారు. పహల్గాంలో పర్యాటకులపై కాల్పులు జరిపిన ఉగ్రవాదులను ఎందుకు పట్టుకోలేదో జవాబు చెప్పాలని.. ఆపరేషన్ సిందూర్ వివరాలు సమగ్రంగా తెలియజేయాలని తాము డిమాండ్ చేయనున్నట్లు తివారీ ఆ తర్వాత విలేకరులకు వెల్లడించారు.

'బనకచర్ల'ను ఏపీ ప్రస్తావించలేదు.. మేం ఆపమనలేదు

(మొదటి పేజీ తరువాయి)

విజయంగా అభివర్ణించారు. ముఖ్యమంత్రుల సమావేశం పూర్తిగా ఇన్‌ఫార్మల్‌గానే సాగిందని, కేంద్రం ఎటువంటి ఎజెండా పెట్టుకోకుండా, కేవలం ఒక వేదికను ఏర్పాటు చేసి మధ్యవర్తిలా మాత్రమే వ్యవహరించిందని తెలిపారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సీఎంలు, నీటిపారుదల శాఖల మంత్రులు, అధికారుల సమావేశం అనంతరం..రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.

అపెక్స్ కౌన్సిల్ సమావేశం కాదు

'జరిగింది అపెక్స్ కౌన్సిల్ సమావేశం కాదు. కేవలం ముఖ్యమంత్రుల స్థాయిలో జరిగిన ఒక అనధికార సమావేశం. కృష్ణా, గోదావరి నదీ జలాల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేస్తున్న కమిటీ అన్ని అంశాలను గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటుంది. పార్లమెంటులో చేసిన రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అంశాల అమలు నిబద్ధతకే దిక్కు లేదు. ఏ విషయంలోనైనా నమ్మకంతో ముందుకు పోవాలి తప్ప, అనుమానించుకుంటూ పోతే ఏ సమస్యలూ పరిష్కారం కావు..' అని ముఖ్యమంత్రి (విలేకరుల ప్రశ్నకు జవాబు) అన్నారు. ద'కృష్ణా, గోదావరి నదీ జలాల వినియోగంపై రెండు రాష్ట్రాలకూ అనుమానాలున్నాయి. అందుకే టెలీమెట్రీ పరికరాలు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఎవరెన్ని నీళ్లు వాడుతున్నారోనన్న రాష్ట్రాల సందేహాలకు ఇది శాశ్వత పరిష్కారం చూపిస్తుంది. కాబట్టి అవసరమైతే తెలంగాణ నిధులతోనే యుద్ధ ప్రాతిపదికన అన్ని పాయింట్లలో టెలీమెట్రీ ఏర్పాటు చేస్తాం. గోదావరి బోర్డు హైదరాబాద్‌లో, కృష్ణా బోర్డు ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాం. శ్రీశైలం డ్యాం మరమ్మతులు తక్షణమే చేపట్టేందుకు ఏపీ అంగీకరించింది. ఈ నాలుగు అంశాలపైనే ఈసారి చర్చ సాగింది. టెలీమెట్రీ ఏర్పాటుతో పాటు శ్రీశైలం డ్యాం మరమ్మతులకు ఏపీని ఒప్పించడం కూడా రాష్ట్రం సాధించిన విజయమే. ఈ విషయంలో ఎలాంటి ఊహాగానాలకు తావు లేదు. కమిటీ ఏర్పాటు అయిన 30 రోజుల్లోగా సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం..' అని రేవంత్‌రెడ్డి చెప్పారు.

కేసీఆర్ రాష్ట్ర హక్కులు ఏపీకి ధారాదత్తం చేశారు

'గత సీఎం కేసీఆర్ తెలంగాణ హక్కులను ఏపీకి ధారాదత్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కూడా అమలు చేయలేకపోయారు. పదేళ్లు అధికారంలో ఉండి ఏం సాధించారు? కనీసం బోర్డుల కార్యాలయాలు ఎక్కడ ఉండాలో కూడా నిర్ణయించలేకపోయారు. కానీ మేము సమస్యలను పరిష్కరించుకునే దిశగా అడుగులు వేస్తున్నాం. మా హయాంలో పలు అంశాలు చర్చల స్థాయికి రావడం, నాలుగు అంశాలపై స్పష్టమైన నిర్ణయాలు రావడం తెలంగాణ సాధించిన విజయం. కానీ కొందరు అధికారం కోల్పోయిన బాధతో ఈ చర్చలు సఫలమవ్వకూడదని చూస్తున్నారు..' అని సీఎం విమర్శించారు. ఈ సమావేశంలో కేంద్రం కేవలం మధ్యవర్తిగా మాత్రమే వ్యవహరించిందని, జలశక్తి మంత్రి ఈ విషయంలో ఎవరి పక్షాన నిలబడకుండా ఒక న్యాయమూర్తిలా వ్యవహరించారని కితాబు ఇచ్చారు.

సమావేశం ఫలప్రదం: ఏపీ మంత్రి నిమ్మల

కేంద్ర జలశక్తి మంత్రి ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో జరిగిన రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశం ఫలప్రదమైనట్లు ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాకు చెప్పారు. భేటీ స్నేహపూరిత, సుహృద్భావ వాతావరణంలో జరిగిందని అన్నారు. కేంద్రం ఏర్పాటు చేసే కమిటీ సీడబ్ల్యూసీ ఆధ్వర్యంలో పనిచేస్తుందని తెలిపారు.

లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు ఆర్థిక సాయం

కోలుకున్న చిన్నారితో ప్రజాదర్బార్‌కు తల్లిదండ్రులు

తాడేపల్లి: కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలుస్తూ మంత్రి లోకేశ్ చేస్తున్న సాయంతో ఓ చిన్నారి ప్రాణం నిలబడింది. చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన గజ్జల దీపునాయుడు అనే చిన్నారి పుట్టుకతోనే లివర్ సమస్యలతో ఇబ్బంది పడ్డాడు. దీంతో తల్లిదండ్రులు జగదీష్, ఇంద్రావతి ఆ చిన్నారిని ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్లగా లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు రూ.20 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషాను కలవగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 లక్షలకు లెటర్స్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌వోసీ) మంజూరు చేశారు. అయితే అధిక మొత్తం అవసరం కావడంతో చిన్నారి తల్లిదండ్రులు మంత్రి లోకేశ్‌ను కూడా కలిశారు. ఆయన వైద్యసాయంగా రూ.15 లక్షల వరకు పెంచి ఎల్ఓసీ మంజూరు చేశారు. లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆపరేషన్ అనంతరం ఆ బాలుడు పూర్తిగా కోలుకున్నాడు. దీంతో ఆ చిన్నారిని తల్లిదండ్రులు.. గుంటూరు జిల్లా ఉండవల్లిలో లోకేశ్ బుధవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆ బాలుడిని ఎత్తుకుని ముద్దాడిన లోకేశ్.. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారిని జాగ్రత్తగా చూసుకోవాలని

సూచించారు. 'మీరు చేసిన సాయం మరువలేం' అంటూ తల్లిదండ్రులు లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మురళీధర్‌రావు.. చంచల్‌గూడ జైలుకు తరలింపు

హైదరాబాద్: అక్రమ ఆస్తుల కేసులో ఇరిగేషన్ శాఖ మాజీ ఇంజినీర్ ఇన్ చీఫ్ మురళీధర్‌రావును ఏసీబీ అధికారులు మంగళవారం రాత్రి అరెస్ట్ చేశారు. అనంతరం, ఏసీబీ అధికారులు.. మురళీధర్ రావును న్యాయమూర్తి నివాసంలో హాజరుపరిచారు. ఈ క్రమంలో మురళీధర్ రావుకు న్యాయమూర్తి .. 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో, ఆయనను పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇదిలా ఉండగా.. నీటిపారుదలశాఖ మాజీ ఈఎన్‌సీ మురళీధర్‌రావును మంగళవారం ఉదయం ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. మురళీధర్‌రావుతో పాటు ఆయన బంధువుల ఇళ్లలో అధికారులు సోదాలు నిర్వహించారు. మొత్తం 11 చోట్ల తనిఖీలు జరిగాయి. వివిధ పత్రాలను ఏసీబీ అధికారులు పరిశీలించి భారీగా ఆస్తులను గుర్తించారు. హైదరాబాద్ శివారులో 11 ఎకరాల భూమి, నాలుగు ఇళ్ల స్థలాలు, మోకిలలో 6,500గజాల స్థలం గుర్తించారు. కొండాపూర్‌లో విల్లా.. బంజారాహిల్స్, యూసఫ్‌గూడ, బేగంపేట, కోకాపేట ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు ఉన్నట్లు తేలింది. కరీంనగర్, హైదరాబాద్‌లో బిజినెస్, జహీరాబాద్‌లో సోలార్ పవర్ ప్రాజెక్ట్, వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్‌లను గుర్తించారు. మురళీధర్‌రావు ఉమ్మడి రాష్ట్రంలోనే పదవీ విరమణ పొందారు. తర్వాత ఆయన పదవీ కాలాన్ని 13 ఏళ్ల పాటు పొడిగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా కొన్నాళ్లు పదవిలో ఉన్నారు. మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక తర్వాత మురళీధర్‌రావును ప్రభుత్వం తొలగించింది.

తెలంగాణకు అలర్ట్.. 2 రోజుల పాటు భారీ వర్షాలు

హైదరాబాద్: తెలంగాణకు వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. రెండు రోజులపాటు భారీ వర్షాలు ఉంటాయని తెలిపింది. వర్షాలు లేక రైతాంగం ఇప్పటికే తీవ్ర అవస్థలు పడుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు ఎండలు, ఉక్కపోతతో సామాన్య ప్రజానీకం సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఈ తరుణంలో.. రేపు(గురువారం) నల్గొండ, సూర్యాపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో భారీ వర్షాలు ఉంటాయని తెలిపింది. అలాగే.. ఎల్లుండి మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్ష పడే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. మిగతా జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు ఉండే అవకాశం ఉంటుందని అంచనా వేస్తోంది. ఈ క్రమంలో ఆ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పలు జిల్లాల్లో పడొచ్చని హెచ్చరించింది. రాజధాని హైదరాబాద్ నగరంలో ఈరోజు సాయంత్రం లేదంటే రాత్రి తేలికపాటి వర్షం పడొచ్చని అంచనా వేస్తోంది. ఇదిలా ఉంటే.. రాష్ట్రంలోని 340 మండలాల్లో ఇప్పటికే లోటు వర్షపాతం నమోదైంది.

జలవివాదాలపై కమిటీ

దాదాపు గంటన్నరపాటు జరిగిన ఈ సమావేశంలో రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాలు, నీటి నిర్వహణ పద్ధతులకు సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. వివాదాల పరిష్కారం కోసం కమిటీ ఏర్పాటుపై నిర్ణయంతోపాటు కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టుల నుంచి కాలువలకు వెళ్లే నీటి ప్రవాహాల తీరుతెన్నులను రియల్ టైంలో పర్యవేక్షించడానికి టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతోపాటు శ్రీశైలం డ్యామ్‌ను పరిరక్షించడానికి జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎసఏ) నివేదిక మేరకు మరమ్మతు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఇక కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)ను హైదరాబాద్ నుంచి ఏపీకి తరలించాలన్న నిర్ణయం కూడా జరిగింది. గోదావరి బోర్డును హైదరాబాద్‌లో కొనసాగిస్తూ.. కృష్ణా బోర్డు కార్యాలయాన్ని విజయవాడ లేదా అమరావతికి తరలించేందుకు ఇద్దరు సీఎం రేవంత్‌రెడ్డి, చంద్రబాబు అంగీకారం తెలిపారు.

ఇది తెలంగాణ విజయం..

తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలకు ఇరు రాష్ట్రాలు, జలశక్తి అధికారులు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులతో కమిటీ ఏర్పాటుకు నిర్ణయం జరిగిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కృష్ణా జలాల వినియోగంపై టెలీమెట్రీ యంత్రాల ఏర్పాటుకు, శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు ఏపీ అంగీకరించిందని చెప్పారు. ఇది తెలంగాణ సాధించిన విజయమన్నారు. శ్రమశక్తి భవన్‌లో ముఖ్యమంత్రుల సమావేశం అనంతరం ఢిల్లీలోని లీ మెరిడియన్ హోటల్‌లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. సమావేశంలో బనకచర్లకు సంబంధించిన అంశాలేవీ ప్రస్తావనకు రాలేదన్నారు. గోదావరి-బనకచర్ల కడతామని ఏపీ అడిగితేనే కదా.. తాము అభ్యంతరం తెలిపేదని వ్యాఖ్యానించారు. అసలు ఎజెండాలో బనకచర్ల ప్రతిపాదనే లేదని, అలాంటప్పుడు ఆ ప్రాజెక్టును ఆపాలనే చర్చ ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. బనకచర్లపై తాము ఇప్పటికే ఫిర్యాదు చేశామని, తమ ఫిర్యాదును పరిగణలోనికి తీసుకుని పోలవరం అథారిటీ, సీడబ్ల్యూసీ, గోదావరి బోర్డు ఏపీ తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశాయని గుర్తు చేశారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థలు కూడా ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు లేవనెత్తాయని తెలిపారు. కృష్ణా, గోదావరి నదులపై ఉమ్మడి రాష్ట్రాల సమస్యలను చర్చించడానికి, గుర్తించడానికి ఇంజినీర్లు, నిపుణులతో కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీలో చర్చించిన తర్వాత మిగతా అంశాలు ముఖ్యమంత్రుల స్థాయిలో చర్చించాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. నీటి కేటాయింపులు, ప్రాజెక్టుల నిర్మాణం, పాత ప్రాజెక్టులకు అనుమతులు, నిర్మిస్తున్న ప్రాజెక్టులపై అభ్యంతరాలు.. వంటివన్నీ కమిటీ 30 రోజుల్లో గుర్తిస్తుందని అన్నారు. ఇది అపెక్స్ కమిటీ సమావేశం కాదని, కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశమని పేర్కొన్నారు.

చిల్కానగర్ డివిజన్లో 59 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

:- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

అభివృద్ధిలో నంబర్ 1 చిల్కానగర్ డివిజన్

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే బండారి,

కార్పొరేటర్ బన్నాల

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- చిల్కానగర్ డివిజన్ లో వివిధ కాలనీ లో బస్తీలలో సుమారు 59 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో సుమారు 95 కోట్ల నిధులతో గత నాలుగున్నర సంవత్సరాలలో అభివృద్ధి పనులు చేపట్టామని ఇంకా చేయవలసిన పనులు ఉన్నాయని వాటిని కూడా దశలవారీగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి డివిజన్ ఎలక్షన్ సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని కొన్ని కాలనీలలో బస్తీలలో శివరేజ్ కొత్త లైన్లు వేయాల్సిన అవసరం ఉన్నదని దానివల్ల కొన్ని సీసీ రోడ్ల పనులు జాప్యం అవుతున్నాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కి నిధుల విషయంలో పెద్ద ఎత్తున సహకరిస్తున్నారని వారికి చిలుకానగర్ డివిజన్ ప్రజల తరఫున,మా తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మిగతా కాలనీలలో మరియు బస్తీలలో పెండింగ్లో ఉన్న అన్ని పనులను దశలవారీగా పూర్తి చేస్తామని కొనియాడారు. బుధవారం రోజు శంకుస్థాపన చేసిన సిసి రోడ్ల మరియు స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ కాలనీల వివరాలలో భాగంగా బీరప్ప గడ్డ, శ్రీనగర్ కాలనీ, ధర్మపురి కాలనీ, బ్యాంక్ కాలనీ ,న్యూ రామ్ నగర్ కాలనీ , కుమ్మరి కుంట . కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్ , ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు,పలు కాలనీల బీరప్ప గడ్డ, శ్రీనగర్ కాలనీ, ధర్మపురి కాలనీ, బ్యాంక్ కాలనీ ,న్యూ రామ్ నగర్ కాలనీ , కుమ్మరి కుంట అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అమ్మ వారికి బోనం సమర్పించి ఘనంగా బోనాల వేడుకలు

హైదరాబాద్, జులై 16(వాయిస్ టుడే) తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు బోనాల ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఆర్ వి మహేందర్ అన్నారు.ఈ సందర్భంగా గోషామహల్ నియోజకవర్గం చాక్నవాడి లో బోనాల పండుగ పురస్కరించుకుని ఫూల్ చంద్ భగత్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గోషామహల్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఆర్ వి మహేందర్, బిసివి అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెట్టు వెంకటేష్, అర్జున్ భాయ్, యాదగిరి, నవీన్, సికె. రెడ్డి, శేకర్ చారీ, ఎమ్.గణేష్, సందీప్, పవన్, జగధీశ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా బాధ్యతలు చేపట్టిన జి.హెచ్.ఎం.సి మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఇస్లావత్ నాయక్

మర్యాదపూర్వకంగా కలిసిన కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య,కార్యవర్గ సభ్యులు

కూకట్పల్లి, జూలై 16(వాయిస్ టుడే): కూకట్పల్లి జి.హెచ్.ఎం.సి మూసాపేట్ 23 సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇస్లావత్ నాయక్ ని వారి కార్యాలయంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిసి ఇస్లావత్ నాయక్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనతోపాటు, నాణ్యమైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని, సజావుగా, పారదర్శకంగా జరిగేలా కృషి చేస్తానని అలాగే శుభాకాంక్షలు చెప్పిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు,సుజాత,సభ్యులు అనిల్ కిషోర్ పాల్గొన్నారు.

సీఎం ఆరోగ్య సహాయ నిధి నిరుపేదలకు వర ప్రదాయిని

బాధితులకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చెక్కుల అందజేస్తాం

కూకట్పల్లి, జులై 16(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనారోగ్యానికి గురై ఎంతోమంది నిరుపేదలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుకోలేని పేద ప్రజలను ముఖ్యమంత్రి సహాయ నిధి వైద్యం కోసం నిధులు మంజూరు చేస్తున్నారని సహాయ నిధిని వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యంతో జీవితాన్ని పరిపూర్ణం చేసుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్, ఫతేనగర్ డివిజన్ ప్రాంతానికి చెందిన మాయావతి రూ.60వేలు చెక్కు, అదే విధంగా ఫతేనగర్ నగర్ కు చెందిన ఎం. నరేష్ రూ. 60ల చెక్కు, ఫతేనగర్ డివిజన్ కు చెందిన సయ్యద్ అల్తాఫ్, 57,500 ల చెక్కు, బాలానగర్ ప్రాంతానికి చెందిన షబ్బీర్ మొహమ్మద్ రూ. 42,500 చెక్కులు మంజూరైయ్యాయి. కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధర ఖాస్తు చేసుకోగా రూ.2,2 లక్షలు మంజూరైయ్యాయి అట్టి చెక్కులను బండి రమేష్ చేతుల మీదుగా మూసాపేటలోని హేమదుర్గ భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, కిట్టు, హమీద్, అయాజ్, రాజ్ పటేల్, మద్దుం, రవీందర్, ఆసీఫ్, సలీం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు, బండి రమేష్ కు లబ్ధిదారుల కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

పలు సమస్యల అభివృద్ధి కొరకు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కలిసిన రాజీవ్ గృహ కల్ప మహిళలు

కుత్బుల్లాపూర్ జులై16(వాయిస్ టుడే) : (కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లోని పలు సమస్యల 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని రాజీవ్ గృహ వాసులు పలు మౌలిక సదుపాయాల అభివృద్ధి కొరకు ఈ రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి తెలియజేసారు. హన్మంతన్న వాటి పరిష్కారం కోసం, కాలనీలోని అభివృద్ధి కోసం పై అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరలో సమస్యల్ని పరిష్కరించాలని తెలిపారు . అనంతరం కమిటీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, సంతోషి, పద్మ కుమారి, నాగమణి, జ్యోతి, ఎల్. సుజాత, భారతమ్మ, ఉమా, భాగ్యమ్మ , సుజాత, ఉమర్ మరియు పాల్గొన్నారు.

ఆషాడ మాసం బోనాలు సందర్భంగా పోచమ్మ తల్లి దేవాలయానికి రంగులు

జూబ్లీహిల్స్ 16 జులై (వాయిస్ టుడే): బోరబండ డివిజన్ సాయిబాబా నగర్ లో ఉన్న శ్రీ పోచమ్మ తల్లి దేవాలయానికి బోనాల పండుగ కొరకు దేవాలయానికి రంగులు లైటింగ్ లు వేయడం జరుగుతుంది.. మరియు ఆదివారం రోజు భారీ ఎత్తున ప్రజలు పోచమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తారు.. ఈ కార్యక్రమంలో సాయిబాబా నగర్ బస్తీ అధ్యక్షులు ఎం రమేష్ నాయక్ మరియు గుడి పూజారి శ్యాంసుందర్..ప్రసాద్ పరశురాం.సత్తిబాబు.ప్రేమ్ నాయక్ జెసిబి రాజు.వెంకటేష్.

జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జిహెచ్ఎంసి కమిషనర్ మరియు జోనల్ కమిషనర్, బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి కలిసి వన మహోత్సవం సందర్భంగా గాజులరామారం డివిజన్ షిరిడీ హిల్స్ కమిటీ హాల్ పార్కులో చెట్లను పార్కులో వేసినటువంటి బోరును ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షిరిడి హిల్స్ కాలనీ అసోసియేషన్ వారు మరియు కైలాస్ హిల్స్ అసోసియేషన్ వారు మరియు సాయి నేత శ్రీనివాస్ రెడ్డి జగదీశ్ రెడ్డి శ్రీనివాస్ మరియు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొని మేయర్ విజయలక్ష్మి కాలనీ అభివృద్ధి కార్యక్రమాల గురించి కార్పొరేటర్ కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అలాగే ప్రతి ఒక్కరు కాలనీ అసోసియేషన్ వారు ఇంటింటికి చెట్లను పంపిణీ చేసి వనమహోత్సవాన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేయర్ పిలుపునియ్యడం జరిగింది.

ప్రతి కాలనీలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడమే లక్ష్యం

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ జులై 16(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధిలు, కాలనీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు..

అదేవిధంగా బాహదుర్పల్లి ఇందిరమ్మ కాలనీలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేసిన తాజా మాజీ కౌన్సిలర్లు మైసిగారి వెంకటేష్, శివనూరి మల్లేష్ మరియు కాలనీ ప్రజలు మల్లంపేట మాజీ ఎంపీటీసీ, తాజా మాజీ కౌన్సిలర్ మాదాస్ వెంకటేశం పుట్టినరోజు పర్వదిన సందర్భంగా వారు శంభీపూర్ క్రిష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జులై 16(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన యం.మహేష్ కు రూ.18,500/-, కోట వెంకటేష్ కు రూ.32,500/-, ఎ.ప్రసాద్ కు రూ.26,000/-, మహమ్మద్ షహనాజ్ బేగం కు రూ.60,000/-, షహీన్ ఫాతిమా కు రూ.49,000/-, కొంగరి ఎల్లేష్ కు రూ.60,000/-ల చెక్కులు పంపిణి చేశారు..

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... సిఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం నిరుపేదలకు వరంగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడమే మన ముఖ్యమంత్రి ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీల కన్న కలలను నిజం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం: మంత్రి లక్ష్మణ్ కుమార్

నాచారం, జులై 16:(వాయిస్ టుడే) ఎస్సీల కన్న కలలను నిజం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఎస్సి ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖామంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.

బుధవారం హబ్సిగూడ లోని సుప్రభాత్ హోటల్ లో మాదిగ హక్కుల దండోరా కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్మాన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్సి, ఎస్టీ, మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 52 లక్షల జనాభా ఉన్న మాదిగల నుంచి మంత్రిగా నాకు అవకాశం ఇవ్వడం గర్వించదగ్గ విషయం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేసి

ఎన్నో ఏళ్ల ఎస్సీల కన్న కలలను నెరవేర్చిందని అన్నారు. నాకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన మాదిగ దండోరా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. నేల విడిచి సాము చేయనని,అవకతవకలు చేయాల్సిన అవసరం లేదని, మన మూలాలను, ప్రజలను గొంతులో ప్రాణం ఉన్నంతవరకు మర్చిపోనని చెప్పారు. అంబెడ్కర్ యూనివర్సిటీ కి రు 50 కోట్లు, శాంక్షన్ చేయించి, దివ్యంగులకు బ్యాటరీ సైకిల్స్ ఇచ్చేందుకు కృషి చేసినట్లు చెప్పారు. పని ఉంటే నా ప్రాణం అడ్డం పెట్టి చేస్తానని,ప్రతి శనివారం రాజకీయ భిక్ష పెట్టిన ధర్మపురి స్థానిక ప్రజలకు అందుబాటులో ఉంటు, మిగత రోజుల్లో హైదరాబాద్ ఆఫీస్ లో ఉంటానని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తు పెద్ద మాదిగ రేవంత్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘాల ప్రతినిధులు మంత్రిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ,మాదిగ స్టూడెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు తప్పేట్ల ప్రవీణ్ మాదిగ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ఫైనాన్స్ కమిషనర్ రాజయ్య, ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం , మాజీ మంత్రి చంద్రశేఖర్, పి.రామకృష్ణ,డి.శ్రీను, రాజు రాణి, జనార్దన్, రవి, ప్రవీణ్ ,రాజేందర్, మాదిగ హక్కుల దండోరా నేతల తో పాటుగా చింతల రాజలింగం పాల్గొన్నారు.

దేశ వ్యాప్తంగా సంపూర్ణ మద్యనిషేదం అమలు చేయాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య

హైదరాబాద్, జూలై 16: (వాయిస్ టూడే): దేశంలో మహిళకు సరైన రక్షణ, గౌరవం దక్కాలంటే దేశ వ్యాప్తంగా సంపూర్ణ మద్యనిషేదం అమలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధానకార్యదర్శి శ్రావణి అధ్యక్షతన బుధవారం కాచిగూడ లోని అభినందన్ గ్రాండ్లో జరిగిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ తో కలిసి ఆయన పాల్గొని ప్రసంగించారు. మద్యనిషేద అమలుకు కేంద్ర, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఆయన కోరారు. మహిళలను అంగడి బొమ్మలుగా, ఆట వస్తువులుగా చూపిస్తూ మహిళ గౌరవాన్ని కించపరుస్తూ వస్తునా సినిమాలపై సెన్సార్బోర్డు కఠిన చర్యలు తీసుకునే విధంగా తగు సూచనలు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా, పారిశ్రామికంగా ఉన్నతంగా ఎదగాలంటే మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించినప్పుడే మహిళలకు సరైన న్యాయం జరుగుతుందన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. బీసీ మహిళలకు సబ్కుటా దక్కకపోతే మహిళా బిల్లుకు సార్థకతే లేదన్నారు. ఇప్పటికే రాజ్యసభ, లోక్సభలో ఆమోదం పొందిన మహిళా బిల్లుపై గొంతులు చించుకొని మాట్లాడే రాజకీయ పార్టీల నేతలు బీసీ మహిళల గురించి, వారికి జరుగుతున్న అన్యాయాల గురించి, అత్యాచారాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. మహిళల పక్షపాతి అయిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్ని రంగాలలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని ఆలోచిస్తున్నారని, బీసీ మహిళలకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గుజ్జ కృష్ణ, కరుణ, పి. సుధాకర్, జి.మల్లేష్, తంగెళ్లమూడి నంద గోపాల్, జిల్లాపెల్లి అంజి, పగిళ్ల సతీష్, పృద్వీగౌడ్, శ్రీకాంత్, కవిత, స్వామి గౌడ్, హరి తిలకిసింగ్, సజిదా, బాలయ్య, రవియాదవ్, నిఖిల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో పాచ్యాత్య సంస్కృతిని అరికట్టాలి

తెలంగాణ మలిదశ ఉద్యమ విద్యార్థి నేతలు చెరుకు మణికంఠ

హైదరాబాద్, జూలై 16: (వాయిస్ టూ డే) హైదరాబాద్ మహానగరంలో రోజురోజుకు పెరిగిపోతున్న పాచ్యాత్య సంస్కృతితో యువత చెడుదారుల్లో పయనిస్తోందని, పాచ్యాత్య సంస్కృతిని పూర్తి స్థాయిలో అరికట్టే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ మలిదశ ఉద్యమ విద్యార్థి నేతలు చెరుకు మణికంఠ, ఎనుగంటి రాజు నేత, జగన్, మహేష్, సురేష్ యాదవ్, మహేష్ కుమార్ కోరారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందరన్ను కలిసి వారు వినతి పత్రం అందజేశారు. అనంతరం కాచిగూడలో వారు మీడియాతో మాట్లాడుతూ ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు (డ్రగ్స్) బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో అంతర్ రాష్ట్రాల ముఠాల ద్వారా 'గన్ కల్చర్' తో వ్యాపారాలు సాగిస్తున్నారని వారు పేర్కొన్నారు. లైసెన్స్, లైసెన్స్ లేని గన్స్ వాడుతున్న సంఘ విద్రోహక శక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాచ్యాత్య సంస్కృతిలో భాగంగా నగరంలో నిర్వహిస్తున్న కో-లివింగ్ హస్టల్స్ (యువతి -యువకులు కలిసి ఉండే వసతి గృహాలు) ను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కో లివింగ్స్ హాస్టల్స్ ద్వారా యువత చెడు వ్యసనాలకు భానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉజ్వలమైన భవిష్యత్ ఉన్న యువత చెడు వ్యసనాలకు బానిసలుగా కాకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని లకు బస్సు ఏర్పాటు కల్పించిన ఎమ్మెల్యే బిర్లఐలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట యాదగిరిగుట్టపట్టణంలోని 5వ వార్డులో ఉన్న షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహం నుండి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థినిలు వెళ్ళటానికి ఇబ్బందిగా ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించుకోగా, బుధవారం రోజు ఉదయం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్సు ను ప్రారంభించారు. బస్సు ఏర్పాటు చేయడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ధన్యవాదాలు తెలిపారు.

అండర్ ఫోర్మన్ గర్ల్స్ ఖో-ఖో లో రన్నరప్ ఘనత సాధించిన వైష్ణవి ఓలమ్ పాడ్ స్కూల్ విద్యార్థులు

త్రిస్టార్ అకాడమీ ప్రైవేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బడంగ్ పేట స్టేడియంలో నిర్వహించిన అండర్ ఫోరెన్ బాలికల టోర్నమెంట్లో వైష్ణవి బలంపియాడ్ బాలికలు అద్భుతమైన ప్రదర్శన చూపించి రన్నరప్ గా నిలిచారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని వైష్ణవి బలంపియాడ్ పాఠశాల చైర్మన్ మొహమ్మద్ కుభార్ మేనేజ్మెంట్ తరపున విద్యార్థినులను హృదయ పూర్వనంగా అభినందిం-చారు. వైష్ణవి బలంపియాడ్ పాఠశాల విద్యలోనే కాకుండా క్రీడల్లోను విద్యార్థుల ప్రతిభను ప్రోత్స-హిస్తూ వారిలోని ప్రతిభను వెలికి తీయడంలో ఎల్లప్పుడూ ముందుంటుంది ఈ సందర్భంగా ఉపాధ్యా-యుల బృందం మరియు తల్లిదండ్రులు విద్యార్థినులను అభినందిస్తూ వారి భవిష్యత్తు కోసం వారు తోడ్పాటును అంది తెలిపారు.

రహేమత్ నగర్‌లో పర్యటించిన డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్ తోపాతో సిఎన్ రెడ్డి ...

జూబ్లీహిల్స్ 16 జులై (వాయిస్ టుడే) రహమత్ నగర్ డివిజన్లో కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి గత కొంతకాలంగా బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఆయా ప్రాంతాలను సందర్శిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అక్కడ నుండే పరిష్కరించేలా అధికారులతో మాట్లాడుతున్నారు. నేడు రహమత్ నగర్ డివిజన్లో జరిగిన బస్తీబాట కార్యక్రమంలో జిహెచ్ఎంసి 19 సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రంజిత్ రెడ్డితో కలిసి కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి రెడ్డి బస్తీ బాట కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రహమత్ నగర్ డివిజన్లోని రహమత్ నగర్ జంక్షన్ కార్మిక నగర్, బ్రహ్మ శంకర్ నగర్ కమ్యూనిటీ హాల్, ఎస్ పి ఆర్ హిల్స్ క్రీడా మైదానం, దళిత స్టడీ సర్కిల్, టీ అంజయ్య నగర్ కమ్యూనిటీ హాల్, రాజీవ్ గాంధీ నగర్, న్యూ ఫంక్షన్ హాల్, హెచ్ఎఫ్ నగర్, శ్రీరామ్ నగర్ బస్తీలలో వారు పర్యటించి అక్కడ నెలకొన్న సమస్యలను స్థానిక ప్రజల నుండి అడిగి తెలుసుకోవడమే కాకుండా పరిష్కారం వైపు దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి ప్రసిద్ధ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట్ కిషన్ జిహెచ్ఎంసి డి వై ఈ ఈ) GHMC DyEE భానుచందర్ ,ఇతర అధికారులు మరియు డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల హామీలను వెంటనే అమలు చేయాలి

ఆర్టీసీ బహుజన యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్

సికింద్రాబాద్, జులై 16 (వాయిస్ టుడే ప్రతినిధి): బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రైవేటీకరణ విధానాలను కాంగ్రెస్ పార్టీ వదలి, ఆర్టీసీ కార్మికులకు ఇచిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ స్టేట్ ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ విజ్ఞప్తి చేశారు. బుధవారం వివిస్టి లోని యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులకు న్యాయం చేస్తూ వారి కుటుంబాలను కాపాడాలనీ కోరారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీని పూర్తిగా విస్మరించి ప్రైవేట్ పరం చేసే ఆలోచనలో చేసిందని, అలా కాకుండా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీని ఆదుకోవడం సంతోషదాయకమన్నారు. దాదాపు 16 వేల మంది ఆర్టీసీ కార్మికులు రిటైర్ అయ్యారని వెంటనే కొత్త నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీని విస్తరించడం జరిగిందన్నారు.ఆర్టీసీలో ఉన్నటువంటి కార్మికులకు న్యాయం చేసే విధంగా పోరాటం చేస్తామని తెలిపారు. అనంతరం రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కదిరి కృష్ణ, ముఖ్య సలహాదారులుగా సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు జీవీకే యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సుద్దాల సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బయన్న, ఏ శ్రీనివాస్ డి యాదయ్ తదితరులను ఎన్నికయ్యారు.

బోనాల వేడుకలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికలు అందజేసిన దేవస్థానం కమిటీ సభ్యులు

కూకట్ పల్లి, జులై 16(వాయిస్ టుడే)బీ కూకట్ పల్లి నియోజకవర్గం పేరూ ఈ నెల20న జరిగే ఆషాఢ మాసం బోనాల వేడుకలు కూకట్ పల్లి లోని శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మ తల్లి బోనాల జాతర ఉత్సవాలకు ఆహ్వానించిన టిపీసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ను సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు, ఆలయ పండితులు మరియు సీనియర్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ను ఆహ్వానపత్రికను అందచేశారు. ఈ కార్యక్రమంలో మాధవరం శ్రీనివాస్ రావు, మేకల సుదర్శన్, చెదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, తీగల కృష్ణారావు, ముసలి బాలరాజ్, అరిగే శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇద్దరు పిల్లలతో మహిళ అదృశ్యం అసలు కారణం అదే..

శేరిలింగంపల్లి,జూలై 16(వాయిస్ టుడే) : భర్త మందలించాడని భార్య తన ఇద్దరు పిల్లలుతో కలిసి ఇంట్లో నుండి వెళ్లిపోయిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ ఆఫీస్ పెట్ కి చెందిన గోపి తన భార్య దివ్య, ఇద్దరు పిల్లలు శ్రీనివాస్, నందినీలతో కలిసి నివాసం ఉంటూ, స్థానిక హోటల్లో చెఫ్ గా పని చేస్తున్నాడు. ఈనెల 13న రాత్రి చిన్నపాటి గొడవ కారణంగా భార్య దివ్య ను గోపి మందలించాడు. మరుసటి రోజు ఉదయం యధావిధిగా ఉద్యోగరీత్యా గోపి బయటికి వెళ్లాడు. ఆ తర్వాత ఎనిమిది గంటలకు గోపి దివ్య కి ఫోన్ చేయగా పిల్లల్ని స్కూలుకి రెడీ చేస్తున్నట్లుగా తెలిపింది.ఆ తర్వాత నుండి ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో కంగారుపడ్డ గోపి ఇంటికి వెళ్లి చూడగా తాళం వేసి ఉన్నట్టుగా గుర్తించాడు. చుట్టుపక్కల వారిని బంధుమిత్రులని ఆరా తీయగా ఎక్కడ దివ్య ఆచూకీ లభించకపోవడంతో మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుంది

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం రోజు ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ఏ.ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు పాల్గొన్నారు.భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏ సంక్షేమ పథకాలు మొదలుపెట్టిన ముందు మహిళలకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు మహిళలు ధైర్యంగా ముందుకు తీసుకుపోతున్నందుకు మహిళలందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. మహిళలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 రూపాయలకే వంట గ్యాస్ ఇచ్చి మహిళలను ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఆరోగ్యం సరిగా లేకపోతే ఆరోగ్యశ్రీ ద్వారా ప్రభుత్వం నుండి 5 లక్షల నుండి 10 లక్షల వరకు ఇస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కూడా మహిళల పేరు మీదనే పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇలా ఏ రంగంలో చూసినా మహిళలకే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఐకెపి కేంద్రాల ద్వారా 10 లక్షల క్వింటాల మహిళలు ధాన్యం సేకరించి దాదాపు 3 కోట్ల కమిషన్ సాధించారన్నారు. ఇవన్నీ మహిళలతోనే సాధ్యమన్నారు. బ్యాంకు లింకేజీ ద్వారా తీసుకున్న లోన్లను నూటికి నూరు శాతం చెల్లించినందున మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళలకు ఫిష్ అవుట్ లెట్ ద్వారా ఎంతో లాభం పొందుతున్నారు అన్నారు . మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం బస్సుల యాజమాన్యులుగా మహిళలను చేయబోతుందన్నారు. పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్ల ద్వారా అన్ని రంగాల్లో మహిళలు ముందున్నారని, కరెంటు ఉత్పత్తి అయ్యేందుకు సోలార్ పవర్ ప్లాంట్ మహిళలకే ఇవ్వడం జరుగుతుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనేదే ముఖ్యమంత్రి ఆలోచన అని అన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ... ఇందిరా మహిళా శక్తి సంబరాలు రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరుపుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని,వివిధ సంక్షేమ కార్యక్రమాలు మొదలుపెట్టిన ముందుగా మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలలకు ఆధ్వర్యంలో స్కూల్ లలో మౌలిక సదుపాయాల పనులు మహిళలకే ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. తదుపరి గ్రామాలలో పలు అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, అద్దె బస్సులు, స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి సంక్షేమ పథకాలు మహిళలకు ఇవ్వడం నిదర్శనం అని అన్నారు. మహిళ ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మన జిల్లాలో కూడా పెట్రోల్ బంకులు ఏర్పాటు మంజూరీ చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ఆర్టీసీ బస్సులకు కూడా మహిళలే యాజమానులు కాబోతున్నారని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.బ్యాంకు లింకేజీ చెల్లింపులో 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాను ముందంజలో ఉంచిన ఘనత మహిళలదేనన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం కూడా రాష్ట్రంలో ఇప్పటివరకు 90%తో యాదాద్రి జిల్లా ముందుందన్నారు.బ్యాంకు లింక్ కేజీల ద్వారా తీసుకున్న డబ్బులను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలని అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా వ్యాపారవేత్తలుగా మహిళలు ముందుండాలన్నారు .ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణం కట్టుకునే స్తోమత లేని వారికీ మహిళా సంఘాల ద్వారా లోన్ ఇప్పించి ఇల్లు మొదలు పెట్టించామన్నారు. మహిళలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ.. మహిళలకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇచ్చి ప్రతి అభివృధి సంక్షేమ పథకాల్లో మహిళలను ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఆరోగ్యం బాగా లేకపోతే ప్రభుత్వమే ఆరోగ్యశ్రీ ద్వారా దాదాపు పది లక్షల వరకు వెచ్చించి ఆదుకుంటుందన్నారు. మహిళా సమాఖ్య సంఘాల ద్వారా మహిళలు తమ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సకల సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా లోన్లు ఇప్పించి పేదవాళ్లు ఇల్లు కట్టుకునేందుకు మహిళా సంఘాలు ముందుకు వెళ్తున్నారన్నారు . మహిళలు అన్ని రంగాలలలో ముందుకు వెళ్లి దేశానికే ఆదర్శంగా నిలవాలన్నారు. ఇందులో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగి రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ బ్యాంకుల లింకేజీ ద్వారా 39.97 కోట్ల చెక్కును, వడ్డీ లేని రుణాల ద్వారా 6. 87 కోట్ల చెక్కును , సహాయక సంఘాల సభ్యులకు లోన్ బీమా కింద 22 మంది సభ్యులకు 15,80,435 చెక్కును, ప్రమాద బీమా కింద 10,00,000 బ్యాంకు లింకేజీ చెక్ లను, మెప్మా ద్వారా స్వయం సహాయక బృందం సభ్యులకు19,38,42,00, చెక్కులను జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోమహిళా సంఘ సభ్యులకు ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు రేఖా బాబూరావు, భీమా నాయక్, స్టేట్ డిజిఓ ట్రెజరర్ మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మహిళా సమైక్య అధ్యక్షురాలు రేణుక ప్రజాప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలలో యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయభేరి మ్రోగించాలి

:-రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి

రానున్న స్థానిక సంస్థలలో కాంగ్రెస్ కార్యకర్తలను సర్పంచులు గా, ఎంపీటీసీలుగా, జడ్పిటిసిలుగా, మున్సిపల్ కౌన్సిలర్ గా చేయడమే నా ధ్యేయం..మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):-యాదాద్రి భువనగిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషదాయకమని తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీకి రాజు అయిన తల్లికి కొడుకే అని,అధికారికంగా ఎమ్మెల్యే,ఎంపీ, మంత్రి అయినా పార్టీకి అందరం విధేయులమని, పార్టీ కార్యాలయం గుడి లాంటిదని, కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి రావడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఏర్పరచుకోవడం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందం సంజీవరెడ్డి ని మంత్రి కోటిరెడ్డి అభినందించారు. అధికారంలో ఉన్న నా మంత్రి పదవినైన కార్యకర్త ద్వారానే వచ్చిందని నేను భావిస్తున్నానని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికలు అవి కార్యకర్తల ఎన్నికలు కాబట్టి కార్యకర్తలను గెలిపించే బాధ్యత ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు ప్రత్యేకంగా యాదాద్రి భువనగిరి జిల్లా పై ప్రత్యేక శ్రద్ధ వహించి కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండి సర్పంచులుగా ఎంపీటీసీలుగా జెడ్పిటిసిలుగా మున్సిపల్ కౌన్సిలర్ గా ఎంపీపీలుగా అన్నిటిని కైవసం చేసుకునే విధంగా స్థానిక ఎమ్మెల్యేలతో సర్దుబాటులు చేసుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గెలిపించే బాధ్యత మనపై ఉందన్నారు. ఆనాడు నన్ను భువనగిరి పార్లమెంటు సభ్యునిగా గెలిపించి పునర్జన్మనిచ్చిన ఈ ప్రాంత కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రజలకు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ద్వారా అన్ని పనులను ప్రజా సమస్యలను అనునిత్యం పరిష్కరించే విధంగా జిల్లా మండల పట్టణ పార్టీ అధ్యక్షులను కృషి చేయాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందం సంజీవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ లు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జాంగిర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అవేజ్ చిస్తీ, రాష్ట్ర నాయకుడు ప్రమోద్ కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్, జనగాం ఉపేందర్ రెడ్డి, ఎల్లముల సంజీవరెడ్డి, బర్రె జహంగీర్, యాదగిరి గౌడ్, పడిగెల ప్రదీప్, పిట్టల బాలరాజ్ ,శ్యామ్ గౌడ్,మార్కెట్ చైర్మన్ వెంకటేశం కృష్ణారెడ్డి సిరికొండ శివకుమార్ గుమ్మిడి రమేష్ రాచమల్ల రమేష్ మంచు కంటి కృష్ణమూర్తి సామల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ప్రజలకు న్యాయం అందించాలి: సీపీ సన్ ప్రీత్ సింగ్

పోలీసులు నిజాయితీ నిబద్ధతతో విధులు నిర్వహించాలి

కాజీపేట పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్

ఘనస్వాగతం పలికిన కాజీపేట పోలీసులు

కాజీపేట, వాయిస్ టుడే: పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు పోలీస్ అధికారులు పారదర్శకంగా న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమీషనర్ (సీపీ) సన్ ప్రీత్ సింగ్ కాజీపేట పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సీపీ బుధవారం కాజీపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ కి స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి పూలమొక్కను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం సీపీ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి సీపీ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డిసి లు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన సీపీ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే పోలీసులు నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతో పాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది' అని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, కాజీపేట ఎస్.ఐ లు నవీన్‌కుమార్, లవణ్‌కుమార్, శివ పాల్గొన్నారు.

42% బిసి రిజర్వేషన్‌ను వర్గీకరణతో అమలు చేయాలి

బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్

సికింద్రాబాద్, జులై 16 (వాయిస్ టుడే ప్రతి): కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బిసి కులాలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయం తీసుకోవడం బహుజన లెఫ్ట్ పార్టీ(బహుజన కమ్యూనిస్టు) బిఎల్ పి తెలంగాణ రాష్ట్ర కమిటి స్వాగతిస్తుందని రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ తెలిపారు. అలానే ఏ బి సి డి వర్గీకరణ అమలు చేయాలన్నారు.బుధవారం నల్లకుంట లోని రాష్ట్ర రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల్లో బిసి కులాలకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చేందుకు 42% రిజర్వేషన్ బిల్లు తీసుకు రావడం ఆనందంగా ఉందని అన్నారు.కులగనణ నిర్వహించడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ సామాజిక న్యాయ సవరణలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంత్రివర్గం చరిత్రలో నిలుస్తుందని తెలిపారు.బిసి కుల ప్రజలకు విద్య ,ఉద్యోగ రంగంలో అమలవుతున్నట్లుగా స్థానిక సంస్థలకు సైతం ఏబిసిడి వర్గీకరణతో 42% రిజర్వేషన్లు అమలు చేస్తేనే అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు.

బీసీ రిజర్వేషన్లను న్యాయవాదులే రక్షించాలి

సికింద్రాబాద్, జులై 16 (వాయిస్ టుడే ప్రతినిధి) : బీసీ రిజర్వేషన్లపై ఎవరు అడ్డు వచ్చినా కూడా తెలంగాణ న్యాయవాదులు బలమైన పోరాటం చేసి బీసీ రిజర్వేషన్ల హక్కులను రక్షించే విధంగా న్యాయపోరాటం చేయాలని బీసీ న్యాయవాదులకు ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. హైదరాబాదులోని బీసీల న్యాయవాద సదస్సు కార్యక్రమానికి ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 9లో పొందుపరచాల్సిన రిజర్వేషన్ల విషయంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు. ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తే కానీ ఈ రోజు 42 శాతం పై కొలిక్కి వచ్చిందని అన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టులో ఎప్పుడు ఏ కోణంలో నైనా బీసీల విషయంపై జారుకునే ప్రయత్నం చేయవచ్చని అందుకు న్యాయవాదులు సమిష్టిగా కృషి చేసి గెలుపును సాధించి రిజర్వేషన్ల అమలుకై పోరాడి బిసి కులాలకు న్యాయం చేయాలని అభిలాషించారు. అగ్రకులాలు కూడా బీసీలకు మద్దతు పలుకుతుందని కొనియాడారు. బీసీల రాజ్యాధికారం వస్తే అగ్రకులాలలో ఉన్న పేద వారికి కూడా న్యాయం జరుగుతుందని అన్నారు.

అనాథ పిల్లలకు స్వచ్ఛంద సంస్థలు సహకారాలు అందించాలి

సామాజిక సేవకుడు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి శివాజీ....

అనాథలకు అల్పాహారం స్టేషనరీ సామాగ్రి పంపిణీ....

సికింద్రాబాద్ జులై 16 (వాయిస్ టుడే ప్రతినిధి): అనాథ పిల్లలను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సామాజిక సేవకుడు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి శివాజీ అన్నారు. బుధవారం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని మహేంద్ర హిల్స్‌లోని మంచి కలలు అనాధాశ్రమంలో పిల్లలకు అల్పాహారం, స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం పిల్లల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం బీజేపీ పార్టీ డివిజన్ నాయకులతో కలిసి భోజనం చేసి, పార్టీ బలోపేతానికి మనందరం కష్టపడి రాబోయే ఎన్నికల్లో బీజేపీని గెలిపించేలా కార్యాచరణ చేయాలంటూ చర్చ జరిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీవైఎం నాయకులు గెల్లు ఉదయ్ యాదవ్, మహేష్, చిన్న, అనిల్ పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ పనులు దసరా నాటికీ పూర్తి!

పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

వాయిస్ టుడే న్యూస్ జూలై 16 మేడిపల్లి : 8 ఏళ్ల క్రితం ప్రారంభించిన ఎలివేటర్ కెరడార్ ఫ్లైఓవర్ నత్త నడకన కోన సాగు తున్నాయి. ఉప్పల్ రింగ్ రోడ్ నుండి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేర ఆర్థిక వనరుల వల్ల ఇతర కారణాలవల్ల జాప్యం జరిగింది. ఇకనుండి పనులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వచ్చే దసరా వరకు ఫ్లైఓవర్ పనులు పూర్తి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి, బుధవారం పరిశీలించి హామీ ఇవ్వడం జరిగింది. తనతో పాటు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరియు ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కొత్త కిషోర్ గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

మహిళలు రాజకీయ రంగంలోకి వస్తేనే సమాజం అభివృద్ధి సాధిస్తుంది

మహిళా నాయకత్వ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ, వాయిస్ టుడే: మహిళలు రాజకీయ రంగంలోకి వస్తేనే సమాజం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో మహిళలను రాజకీయంగా చైతన్యపరచి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ప్రత్యేకంగా "అధినేత్రి - ఆలోచన! అధ్యయనం! ఆచరణ!" మహిళా నాయకత్వ శిక్షణ శిబిరం బుధవారం హంటర్ రోడ్డులోని %ణ%- కన్వెన్షన్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, నాయకత్వం చూపే మహిళలకు మార్గదర్శిగా నిలుస్తుందని చెప్పారు. మహిళలు సమస్యలను లోతుగా అధ్యయనం చేసి, ఆచరణలోకి తేవడం ద్వారా సమాజం మెరుగుపడుతుందన్నారు. అలాంటి నాయకులను తయారు చేయడం కోసం ఈ శిక్షణ శిబిరం అని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి శ్రీనివాస్ రావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, యువజన మహిళా కాంగ్రెస్ నాయకురాలు సాగరిక, శ్వేత, మహిళా కాంగ్రెస్ నేతలు, మహిళా మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించకుండా సర్పంచులను అధోగతి పాలు చేసింది అప్పటి ముఖ్యమంత్రి

మాజీ సర్పంచులకు అండగా ఉంటాం

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన లక్ష్మీదేవిపల్లి మాజీ సర్పంచ్ తాళ్ల విజయలక్ష్మి భర్త రవికి స్వంత ఖర్చులతో చికిత్స చేయిస్తాం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కరీంనగర్, జూలై 16(వాయిస్ టుడే): బిల్లులు రాక ఆత్మహత్య యత్నం చేసి కరీంనగర్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మీదేవిపల్లి మాజీ సర్పంచ్ తాళ్ల విజయలక్ష్మి భర్త రవిని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచులను అధోగతి పాలు చేసింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన తప్పిదాలతో గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక చాలామంది సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారు.ఆనాడు కెసిఆర్ చేసిన పాపాన్ని మసి పూసి మారేడు కాయ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పై రుద్దడానికి బిఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రచారానికి తెరలేపారు. పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ఇబ్బంది పెట్టిన పాపం ఎవరిదో రాష్ట్రంలోని మాజీ సర్పంచులు, ప్రజలు అందరికీ తెలుసు.తెలంగాణ రాష్ట్రంలోని మాజీ సర్పంచులు అందరికీ ప్రభుత్వం అండగా నిలుస్తుంది.చొప్పదండి నియోజకవర్గం లోని మాజీ సర్పంచులకు అండగా ఉండి అన్ని విధాలుగా సహకరిస్తాం. లక్ష్మీదేవిపల్లి మాజీ సర్పంచ్ తాళ్ల విజయలక్ష్మి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే సర్పంచిగా పనిచేసే ప్రభుత్వం ఒత్తిడి మేరకు అప్పులు చేసి అభివృద్ధి పనులు చేశారు. ఆనాడు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ సర్పంచులను అష్ట కష్టాలపాలు చేశాడు. మాజీ సర్పంచ్ తాళ్ల విజయలక్ష్మి భర్త రవికి స్వంత ఖర్చులతో మెరుగైన చికిత్సను అందజేస్తున్నాము. రవి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటాం.మాజీ సర్పంచులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దు, గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులను చెల్లించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చొప్పదండి మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

బోయినపల్లి లోని పలు సబ్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసిన వైద్యాధికారి డాక్టర్ రజిత

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 16: బోయినపల్లి మండలం కోరెం, తడగొండ సబ్ సెంటర్ లను బుధవారం రోజున జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత అకస్మాత్తుగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత సబ్ సెంటర్లోని అన్ని రికార్డులను పరిశీలించి, ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, ఇమినైజేషన్ డ్యూ లిస్టు రిజిస్టర్ , యు విన్ యాప్ లో వ్యాక్సినేషన్ చేసిన పిల్లల వివరాలు అప్డేట్ చేయాలని, వ్యాక్సిన్ వేసిన తర్వాత అరగంటసేపు పిల్లలను అబ్జర్వ్ చేయాలని, అలాగే సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, స్కూల్ ,హాస్టల్స్ ను తరచూ విజిట్ చేయాలని పిల్లలకు ఆరోగ్య సూచనలు ఇవ్వాలని, అసంక్రమిత వ్యాధులు బిపి,షుగర్ క్యాన్సర్ సంబంధించి న్యూ రిజిస్ట్రేషన్స్, ఫాలో అప్ రోజువారీగా చేయాలని, నేషనల్ ప్రోగ్రామ్స్ కి సంబంధించిన టీబీ, లెప్రసీ, తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించి మందులు అందజేయాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సంపత్, జిల్లా టీబీ , లేప్రసీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనిత, జిల్లా ఎన్సీడీ అధికారి డాక్టర్ రామకృష్ణ , సబ్ సెంటర్ ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఉద్యమ ధీరుడు ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ కన్నుమూత

ప్రముఖుల ఘన నివాళి

జనగామ వైద్య కళాశాలకు ప్రభంజన్ పార్థివ దేహం



సామాజిక ఉద్యమ నాయకుడు, అట్టడుగు వర్గం నుండి ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీసు సాధించి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం చేసి తెలంగాణ కోసం ఉద్యోగాన్ని వదిలి తెలంగాణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ సామాజిక తెలంగాణ సాధన కోసం తుది శ్వాస వరకు పోరాటం చేసి బుధవారం తెల్లవారుజామున కన్నుమూశారు.

జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో ఒక సామాన్య గొర్రెల కాపరి యాదవ కుటుంబంలో యాదనాల కొమరమ్మ సోమయ్య దంపతులకు ప్రథమ సంతానంగా జన్మించిన డాక్టర్ యాదనాల ప్రభంజన్ యాదవ్ మొట్టమొదటి సారిగా గ్రామం నుండి ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ సాధించి ఆల్ ఇండియా రేడియో నందు విధులు నిర్వహించి, న్యూ డిల్లీ జాతీయ ప్లానింగ్ కమిషన్ నందు పిఆర్ఓ గా విధులు నిర్వహించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజీనామా చేసారు. విద్యార్థి దశ నుండే ప్రగతిశీల వామపక్ష ఉద్యమాల కీలకపాత్ర పోషిస్తూ డోలు దెబ్బ, యాదవ ఇంటలెక్షన్ ఫోరం, సామాజిక తెలంగాణ జాక్ ఏర్పాటు చేసి నిరంతరం ప్రజలను చైతన్యం చేయడమే కాకుండా దొడ్డి కొమురయ్య చిత్రాన్ని మొట్టమొదటగా చేయించిన వ్యక్తి, సత్యశోధక సామాజిక విద్యాపీఠం స్థాపించి ఎంతోమంది విద్యార్థులకు విద్యను అందించారు. గద్దర్ తో పాటు జననాట్యమండలిపై తన ఎంఫీల్ థీసిస్ ప్రజెంట్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్టేట్ బిఎస్పి పార్టీ జనరల్ సెక్రటరీగా కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక ఉద్యమ సంఘాలతో కలిసి పని చేశారు. ఆ తర్వాత తెలంగాణ యూనివర్సిటీలో జర్నలిజం విభాగంలో ప్రొఫెసర్ గా తన సేవలను కొనసాగించి పదవీ విరమణ పొందారు.

సామాజిక ఉద్యమకారుడిగా తెలంగాణ జన సేన స్థాపించి సామాజిక తెలంగాణ సాధన లక్ష్యంగా అహర్నిశలు పరితపించిన ప్రభంజన్ మండల్ టీవీ ని స్థాపించి సోషల్ మీడియా ఛానల్ ద్వారా ఉద్యమాలు చివరి వరకు కొనసాగిస్తూ తుది శ్వాస వరకు సామాజిక న్యాయం కోసం మేం ఎంతో మందిమో మాకు అంత వాటా నినాదంతో బహుజన ఉద్యమాన్ని నడిపిస్తూ అనేక సభలు సమావేశాలు నిర్వహించారు. బహుజన మీడియా, ద వాయిస్ ఆఫ్ వాయిస్ లెస్ లాంటి ఎన్నో పుస్తకాలను రచించి బ్రతికున్నంత కాలం విద్యార్థులకు, సమాజానికి ఉపయోగపడినట్లే తన మరణానంతరం కూడా వైద్య విద్యార్థులకు తన శరీరం ఉపయోగపడాలనే సామాజిక స్పూర్తితో చివరగా తన భౌతిక దేహాన్ని సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగాం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ కి సమర్పించారు.

ప్రభంజన్ మహోన్నతమైన ఆశయాన్ని కొనియాడుతూ వారి ఆశయాన్ని గౌరవించి నెరవేర్చిన భార్య డాక్టర్ రేఖ, కుటుంబ సభ్యులు పార్థిన దేహాన్ని వైద్య కళాశాలకు ఇచ్చినందుకు పలువురు ప్రముఖులు అభినందించారు. కుమారులు విశ్వామిత్ర, సత్యశోధక్ సోదరులు రమేష్, శ్రీనివాస్, వీరాస్వామి, డాక్టర్ దాడబోయిన శ్రీకాంత్, బావలు రవీంద్ర, బద్రి, రాంచందర్, రాజయ్యలకు గ్రామ మాజీ సర్పంచులు పుల్లయ్య, కొంరయ్య పోతన చైతన్య వేదిక సభ్యులు మరియు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, వరంగల్ ఉమ్మడి జిల్లాల ప్రతినిధులు కర్రెటి శంకర్రావు, సి.హెచ్ దళపతి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

ప్రభంజన్ పార్థివ దేహాన్ని హైదరాబాద్ ఆసుపత్రి నుండి పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి తీసుకొచ్చి తను స్థాపించిన పాఠశాలలో ప్రజల సందర్శనార్థం ఉంచారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలే కాకుండా రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన ప్రముఖులు ఆయనకు జోహార్లు తెలిపి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్, హిందూ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తుల సిద్ధేశ్వర్లు, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే, న్యాయవాది కదిరే కృష్ణ, వివిధ సంఘాల అధ్యక్షులు కొంగర నరహరి, అమరేందర్, పెండ్లి అశోక్ బాబు, కోలా జనార్దన్ గౌడ్, మల్లేష్, సామాజిక ఉద్యమకారులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పులి గణేష్, సంఘీ వెంకన్న, సింగారం దీపక్, మాజీ దేవస్థానం చైర్మన్ చిలువేరి కృష్ణమూర్తి, తిరుమలగిరి సర్పంచ్ పుల్లయ్య, గూడూరు తాజా మాజీ సర్పంచ్ మంద కొమురయ్య, ఎడునూరి మదర్, మాస్యపు విజేందర్ తదితరులు ఆయన అంతిమ యాత్రలో పాల్గొని ప్రభంజన యాదవ్ ఆశయాల సాధనకై కృషి చేస్తామని నినదించారు. జనగామ వైద్య కళాశాల వద్దకు టిఆర్ఎస్ నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్, సీనియర్ పాత్రికేయులు కన్నా పరుశరాములు తదితరులు చేరుకొని నివాళులు అర్పించారు.

పెట్రోల్ బంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ అర్బన్ మండలం పరిధిలోని మారుపాక వద్ద సర్వే నంబర్ 339 లో ఉన్న ఎకరం ప్రభుత్వ భూమిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలం హద్దులు సిద్ధం చేయాలని, మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు పెట్రోల్ బంక్ నిర్మాణ ఏర్పాటు కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ పర్యటనలో వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, డీటీసీపీఓ అన్సార్, పంచాయతీ రాజ్ , ఇరిగేషన్ అధికారులు, డిపిఓ తదితరులు పాల్గొన్నారు.

ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్‌లో ఘనంగా బోనాల పండుగ

విద్యార్థులు పోతారాజు వేషాలతో విన్యాసాలు

వాయిస్ టుడే ప్రజెంట్ బోయినపల్లి జూలై 16 : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలోని ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్ లో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు . స్కూల్ టీచర్లు విద్యార్థులు బోనాలు తీసుకొని పోచమ్మ దేవాలయం కు వెళ్లి మొక్కలు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా చిన్నారులు పోతారాజు ల వేశాధారణ తో పాటు వేద వేషధారణలు చేసుకొని పండగ వాతావరణం నెలకొల్పారు. గ్రామ కూడలి లో డాన్స్ లు చేస్తూ గ్రామ ప్రజల ను ఆకట్టుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆనంద్ విద్యానికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ బిల్లా ఆనందం మాట్లాడుతూ తెలంగాణలో బోనాల పండగ ఒక విశిష్టతను విద్యార్థులకు వివరించడం జరిగిందని అన్నారు.అలాగే ఈ పండుగను ఆషాడ మాసంలో ప్రారంభించి శ్రావణమాసం చివరిదాకా జరుపుకోవడం జరుగుతుంది వర్షాలు బాగా కురవాలని పాడి పంటలు బాగా అభివృద్ధి చెందాలని ప్రజలంతా ఎలాంటి అనారోగ్యాల బారిన పడకుండా ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పోతరాజు విన్యాసాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ పంట సాగుతో అధిక లాభాలు

వరి, ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ, వాయిస్ టుడే: ఆయిల్ పామ్ పంట సాగుతో అధిక లాభాలు ఉన్నాయని, రైతులు ఈ పంటను సాగు చేసేందుకు ముందుకు రావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. బుధవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలం గుండ్ల సాగర్ గ్రామంలో 12 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న మంద సారంగపాణి అనే రైతు తన పంట క్షేత్రంలో ఆయిల్ పామ్ గెలల మొదటి కోత కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, అధికారులు, స్థానిక రైతుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటకు ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు. మిగతా పంటల కంటే ఆయిల్ పామ్ పంటకు రైతులకు మంచి గిట్టుబాటు అయ్యే ఆదాయం లభిస్తుందన్నారు. వరి, ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా తక్కువ ఖర్చుతో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తూ అధిక ఆదాయాన్ని పొందవచ్చు అని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహకాలు ఉన్నాయని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ పంట సాగుతో స్థిరమైన ఆదాయం రైతులకు లభిస్తుందన్నారు. అకాల వర్షాలు వడగండ్లు, కోతుల బెడద,పందుల బెడద ఈ పంటపై ప్రభావం చూపదని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్న రైతులను ఆదర్శంగా తీసుకొని మిగతా రైతులు ఆ పంట సాగు దిశగా ముందుకు సాగాలన్నారు. వరి సాగులో నీటి వినియోగం ఎక్కువ అని, అదే ఆయిల్ పామ్ పంట సాగులో నీటి వాడకం తక్కువగా ఉంటుందన్నారు. అధిక విస్తీర్ణంలోఆయిల్ పామ్ పంటను సాగు చేసిన రైతు మంద సారంగపాణిని కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ గెలల కోత కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కొబ్బరికాయను కొట్టి ప్రారంభించి పంట కోతను పరిశీలించారు. ఆయిల్ పామ్ పంటను సాగుచేసిన రైతు మంద సారంగపాణి కి కలెక్టర్ చేతుల మీదుగా చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల ఉద్యాన శాఖ అధికారులు అనసూయ, శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, హనుమకొండ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి సుస్మిత, కే.ఎన్ బయోసైన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జిల్లా మేనేజర్ రంజిత్ కుమార్, తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, వ్యవసాయ అధికారులు, వేలేరు, ధర్మసాగర్ భీమదేవరపల్లి, హసన్ పర్తి, ఐనవోలు, కాజీపేట, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాలకు చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

పార్టీ పునర్నిర్మాణంలో కార్యకర్తలను భాగస్వామ్యులను చేయాలి

ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

కరీంనగర్,జూలై 16(వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణం సన్నాహక సమావేశం కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సభాదక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాసనమండలి సభ్యులు జిల్లా ఇంచార్జ్ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గానికి త్వరలో నియమించ బోయే కార్యవర్గంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గము నుండి ఒక జిల్లా ఉపాధ్యక్షుడు నియమించాలి. జిల్లా మొత్తంగా ఒక ట్రెజరర్ ఉండాలి. ఒక జిల్లా అధికార ప్రతినిధిని నియమించాలి.ప్రతి మండలం నుండి ఒక కార్యదర్శిని ఎంపిక చేయాలి. పార్టీలో గత మూడు సంవత్సరాల నుండి నిబద్ధతతో పనిచేస్తున్న వారిని కులాల వారీగా గుర్తించి నియామకం చేపట్టాలి. కార్యకర్తలు మొక్కవోని దీక్షతో పనిచేస్తే మాకు పదవులు వచ్చినాయి, ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది. రాహుల్ గాంధీ మాకు చెప్పిండు మిమ్మల్ని నాయకుల్ని చేసిన వారిని మర్చిపోకుండా, వారిని నాయకులూ చేసే వరకు విశ్రమించొద్దని సమన్వయకర్తలు ఇచ్చిన మీ అందరి జాబితా నా దగ్గరికి చేరింది అందరికీ న్యాయం చేస్తా. గతంలో దేశంలో మెంబర్షిప్ విషయంలో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిన విషయం అందరికీ తెలిసిందే తెలంగాణ దేశానికే రోల్ మోడల్ కావాలి. ప్రభుత్వ పదవుల్లో, పార్టీ పదవుల్లో నియామకాలు చేపట్టి అందరికీ న్యాయం చేస్తాం.దేవుళ్ళు, దేవతల పేర్ల మీద ప్రాజెక్టులు నిర్మించి లక్షల కోట్లు దండుకున్నారు టిఆర్ఎస్ పార్టీవారు. ఎవడైనా ప్రాజెక్టు మీద కట్టి కిందికి నీరు పారిస్తారు,కానీ కెసిఆర్ దేడు దిమాక్ తో కింద ప్రాజెక్టు కట్టి పైకి నీరు పారిస్తా అని చెప్పి మనల్ని కింద మీద చేసిండు. నమ్మిన తెలంగాణను నిండముంచిన కేసీఆర్ను పాతాళలోకి తొక్కింది కాంగ్రెస్ కార్యకర్తలే, అమ్మ సోనియమ్మ తెలంగాణ ఇవ్వకుంటే కేసీఆర్ ఎక్కడుండేటోడు చంద్రబాబు, జగన్ సంక నాకేటోడు, తెలంగాణ సంపద దోచుకుని తన పార్టీ పేరు నుండి తెలంగాణ పదాన్ని తొలగించిన మూరు?డు కేసీఆర్. ఆంధ్రకు పోయి రోజా ఇంట్లో రొయ్యల పులుసు తిన్న కేసీఆర్ రాయలసీమను రతనాలసీమ చేస్తా అన్న కేసీఆర్, ఇయాల తెలంగాణ ఆస్తిత్వాన్ని కాపాడుతా అని అంటుండు అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ నాయిని రాజేందర్ రెడ్డి, శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,రుద్ర సంతోష్, సత్తు మల్లేశం, రహమతు హుస్సేన్, వైద్యుల అంజన్ కుమార్, వెలిచాలా రాజేందర్రావు, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఒడితల ప్రణవ్, ఊట్కూరు నరేందర్ రెడ్డి,కటకం మృత్యుంజయం, ఆరేపల్లి మోహన్, కోడూరి సత్యనారాయణ గౌడ్,బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఏం డి తాజ్,కర్ర సత్య ప్రసన్న రెడ్డి, ముత్యం శంకర్, కొరివి అరుణ్ కుమార్, బానోతు శ్రావన్ నాయక్, నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

జూలై 21 సోమవారం నుండి రిలే నిరాహార దీక్షలు అఖిలపక్షం డిమాండ్

స్తంభంపల్లి గ్రామ అసంపూర్తిగా ఉన్న హై లెవెల్ వంతెన పూర్తిచేయాలని డిమాండ్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 16: స్తంభంపల్లి గ్రామంలో ఉన్న గంజి వాగు వద్ద అసంపూర్తిగా ఉన్న హై లెవెల్ వంతెన నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మరియు చొప్పదండి శాసనసభ్యులు స్వయంగా 9జూలై రోజు బ్రిడ్జి పనులను సందర్శించి వెంటనే ప్రారంభిస్తామని చెప్పి ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందని ఇప్పటి కి కూడా పనులు మొదలు పెట్టలేదని అన్నారు.ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ నేటికీ పది రోజులు గడుస్తున్న మరియు దాదాపుగా 14నెలల నుండి అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న పనులు చేయడంలో జాప్యం చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పాదయాత్ర చేసిన, బైక్ ర్యాలీ చేసిన మరెన్నో గ్రామ ప్రజలు ఆందోళన కార్యక్రమాలు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదనీ అన్నారు. ఈనెల 20వ తారీకు లోపు వెంటనే జాప్యం చేయకుండా పనులు మొదలు చేయాలని లేని పక్షంలో అఖిలపక్ష సమావేశంలో తీర్మానం చేసినట్టుగా 21 వ తారీకు నుండి బోయిన్పల్లి మండల కేంద్రంలో రిలే నిరహార దీక్షలు చేయడం కోసం తీర్మానించడం జరిగింది అని అన్నారు

కావున రెండు నియోజకవర్గాలకు ప్రధానమైనటువంటి రోడ్డు అసంపూర్తిగా ఉండటం వల్ల ప్రజలకు నిత్యం ఇబ్బందులు గురవుతున్నారు కాబట్టి మండల ప్రజలందరూ కూడా 21 సోమవారం నుండి జరిగే నిరాహార దీక్షల లో పాల్గొని విజయవంతం చేయాలని మండల ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో BRS మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, బిజెపి సీనియర్ నాయకులు బొంగాని అశోక్ గౌడ్, సిపిఎం మండల కార్యదర్శి గురజల శ్రీధర్, తాజా మాజీ సర్పంచుల JAC రాష్ట్ర అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్,బిఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి మహంకాళి తిరుపతి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి బీఎస్పీ జిల్లా నాయకులు అల్వాల అజయ్ తదితరుల పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేత

యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు

జమ్మికుంట జూలై 16 (వాయిస్ టుడే): జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన పర్లపల్లి భద్రయ్య అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం రోజున యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాచనపల్లి గ్రామంలోని మృతుడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేసి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆయన భార్య భాగ్య, కూతురు రవళి లను మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. భద్రయ్య మృతి వారి కుటుంబానికి తీరని లోటని, వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ఆశీర్వాదం ఎల్లవేళలా వారి కుటుంబానికి ఉండాలని కోరారు. ఆయన వెంట హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి సందీప్, నాగులపల్లి మహేందర్, ఎడ్ల వెంకటేష్, మాడ్గుల వివేక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు భారీ షాక్

పార్టీ వీడిన మాజీ సర్పంచులు.. కాంగ్రెస్ కండువాలు కప్పిన కవ్వంపల్లి

తిమ్మాపూర్, జూలై 16(వాయిస్ టుడే): మానకొండూర్ నియోజకవర్గ రాజకీయాల్లో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రజల్లో విశ్వాసం కోల్పోతున్న బీఆర్ఎస్ కు, రోజుకో షాక్ తగులుతున్న పరిస్థితి నెలకొంది. తాజాగా ఇల్లంతకుంట మండలానికి చెందిన పలువురు మాజీ సర్పంచులు, ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెబుతూ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నూతనంగా చేరిన నేతలకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు, ప్రగతిశీల పాలన ప్రజల్ని ఆకట్టుకుంటున్నాయన్నారు. పార్టీ బలోపేతానికి ఎవరు కష్టపడి పనిచేస్తారో వారికి తగిన గౌరవం లభిస్తుంది. పార్టీ అంతర్గత వ్యవహారాలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, బహిరంగ వేదికలపై మాట్లాడవద్దు అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కలిసి మెలిసి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పీసీసీ కోఆర్డినేటర్ పాశం రాజేందర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేంద్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జ్యోతి, పార్టీ నాయకులు ఎలగందుల ప్రసాద్, పసుల వెంకటి, చిట్టి ఆనంద్ రెడ్డి, ఆకుల సత్యం, యాదవ రెడ్డి, తీగల పుష్పలత, కె.మల్లేశం పాల్గొన్నారు.

టా ప్ర ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘన సన్మానం

ముఖ్య అతిథిగా పాల్గొన్న టాప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్

హుజురాబాద్ జూలై 16 (వాయిస్ టుడే): తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో సైదాపూర్ రోడ్డు లోని వెంకటేశ్వర మ్యారేజ్ బ్యూరో కార్యాలయంలో ఇటీవల పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు విజయగిరి చంద్ర సేన,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గోగుల శబ్ద ప్రకాష్ ను టా ప్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శనిగరం నరేందర్, చీకట్ల సమ్మయ్య ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న టా ప్రా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, గౌరవాధ్యక్షుడు కట్ట నాగభూషణాచారి మాట్లాడుతూ విద్యా,వైద్య రంగంలో ఉత్తమ సేవలను అందించిన ఇరువురిని అభినందించారు. ఏప్రిల్ 2024 నుండి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు గ్రాట్యుటీ,కమ్యూ టేషన్ ఎలాంటి పెండింగ్ లేకుండా వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ పి ఎస్ , సిపిఎస్ విధానాన్ని రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు .అదే విధంగా పెండింగులో ఉన్న ఐదు డీఏలను విడుదల చేస్తూ,నూతన పి ఆర్ సి ని జూలై 2023 నుండి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెన్షనర్స్, ఉద్యోగులకు ఈ హెచ్ ఎస్ స్కీమును తక్షణమే అమలుపరుస్తూ, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు బొంగోని వెంకటయ్య, జమ్మికుంట శాఖ అధ్యక్షుడు గరిగే చంద్రయ్య, హుజురాబాద్ శాఖ కోశాధికారి మండల వీరస్వామి, సంఘ బాధ్యులు గౌరిశెట్టి సాంబయ్య, తాళ్ల రామకృష్ణ,తాటిపాముల కనకయ్య, తౌటం శ్రీహరి,దొంత హరికిషన్, గుడిపాటి స్వామి రెడ్డి ముక్కెర మొగిలి, గాజర్ల బుచ్చిరాజం,గాజ గంగయ్య, పెద్ద పేట రమేష్ భారత ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో "ఇంగ్లీష్ క్లబ్"

చల్లూరు జడ్పీహెచ్ఎస్ ఆదర్శనీయం

"బుధవారం బోధన"లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, జూలై 16(వాయిస్ టుడే): విభిన్న రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆదర్శనీయమని,ఆంగ్లంలో పట్టు సాధించేందుకు ఇక్కడ ప్రారంభించిన ఇంగ్లీష్ క్లబ్ ను జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.వీణవంక మండలం చల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "బుధవారం బోధన" కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, పెయింటింగ్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. అనంతరం "బుధవారం బోధన" కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లోనూ తీర్చిదిద్దేందుకు చల్లూరు పాఠశాల ఉపాధ్యాయ బృందం తీసుకున్న చర్యలను అభినందించారు. ఇక్కడి విద్యార్థి ప్రపంచ వేదిక టెడ్ హెడ్ కార్యక్రమానికి ఎంపికవడం పట్ల అభినందించారు. వినూత్న రీతిలో జడ్పీహెచ్ఎస్ చల్లూరు పేరుతో వార్త ఛానల్ ప్రారంభించడాన్ని అభినందించారు. ఇలాంటి వినూత్న ఆలోచనలను ప్రతి పాఠశాలకు చేరవేయాలని, అన్ని పాఠశాలల్లోనూ ఇలాంటి విధానాలు అమలు చేయాలని అన్నారు. బుధవారం బోధన కార్యక్రమం అన్ని పాఠశాలల్లోనూ అమలు చేస్తున్నామని,ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాఠాలను ఉపాధ్యాయుల సమక్షంలో మరింతగా నేర్చుకోవచ్చని తెలిపారు. చల్లూరు పాఠశాలలో ఇంగ్లీష్ క్లబ్ ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థిని ఆంగ్ల విద్యలో పట్టు సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నారని, జిల్లా వ్యాప్తంగా ఇంగ్లీష్ క్లబ్ లను ఏర్పాటు చేస్తామని తెలిపారు.చల్లూరు విద్యార్థులు రూపొందించిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పెయింటింగ్స్ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని, ఈ ఎగ్జిబిషన్ ను తల్లిదండ్రులకు కూడా చూపించాలని అన్నారు.విద్యాశాఖ వివిధ కార్యక్రమాలపై విద్యా వాహిని యూట్యూబ్ ఛానల్ ని ఏర్పాటు చేశామని,ఈ ఛానల్ లో ప్రభుత్వ పాఠశాల కార్యక్రమాలు వీక్షించవచ్చని తెలిపారు. విద్యార్థులకు సందేశాత్మక చిత్రాలు చూపిస్తూ వాటిపై రివ్యూ రాయించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శోభారాణి తహసిల్దార్ రజిత ఎంపీడీవో శ్రీధర్ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్ చారి పాల్గొన్నారు. వీణవంక మండలం చల్లూరులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు.

లీడర్స్ ఓటర్స్ స్టూడెంట్స్

ఎన్నికల ప్రక్రియపై స్కూల్లో అవగాహన

పరిశీలించిన ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం

నిర్మల్ జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి జులై 16: నిర్మల్ జిల్లా బైంసా పట్టణంలో వాసవి స్కూల్లో నిర్వహించిన ఎన్నికల అవగాహన కార్యక్రమం పై విద్యార్థులకు ప్రిన్సిపల్ విద్యార్థులతో ఎన్నికల అవగాహన కార్యక్రమం నిర్వహించారు ప్రధానాంశంగా ఓటు హక్కును వినియోగించుకోవడం ఓటు హక్కు వలన ఉపయోగాలు రాజ్యాంగం కల్పించబడ్డ విధి విధానాలలో ఓటు హక్కు ప్రాముఖ్యత విద్యార్థులకు వివరించడం జరిగింది విద్యార్థులు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు పాల్గొనడం జరిగింది వారి అవగాహన మేరకు మొత్తం 13 మంది విద్యార్థుల తమ సమస్యలపరంగా నాయకత్వం వహించగా పిల్లలు చురుగ్గా పాల్గొని ఓటు హక్కును వినియోగించు కోవడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ రాజేశ్వర్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పింపబడిన ఓటు హక్కును విద్యార్థులకు తెలియ జేయడం ఉత్తమ బాధ్యత అని తెలియజేశారు ముఖ్యఅతిథిగా తను హాజరై ఓటు హక్కు వినియోగించుకున్నానని తెలియజేశారు. విద్యార్థులు రాజ్యాంగం పట్ల గౌరవాన్ని ఓటు యొక్క విలువని తెలుసుకుంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందం పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలు ఆకస్మికతను చేసిన విద్యాధికారి వినోద్

కొదురుపాక ప్రాథమిక జిల్లా పరిషత్ హై స్కూల్ తనిఖీ

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 16: బోయినపల్లి మండలం కోదురుపాక లోని పలు పాఠశాలలో జిల్లా విద్యాధికారి ఆకస్మిక తనిఖీ చేశారు. కొదురుపాక లోని జిల్లా పరిషత్ హైస్కూల్ తో పాటు ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో కొనసాగుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.మరియు కిచెన్ గార్డెన్ కూడా పరిశీలన చేసినారు ఫర్నిచర్ సరిపోయేంత ఉందా అని పాఠశాల హెచ్ఎం ను అడిగి తెలుసుకున్నారు. FLN పై తగు సూచనలు చేసినారు. వీరి వెంట మండల విద్యాధికారి ఎన్ శ్రవణ్ కుమార్ ఉన్నారు.

వాయిస్ టుడే
జగిత్యాల - మెట్‌పల్లి
హైదరాబాద్
గురువారం, 17 జూలై 2025

బద్దిపల్లి మున్నూరుకాపు సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి

కరీంనగర్ రూరల్, జూలై 16(వాయిస్ టుడే): కొత్తపల్లి మండలం బద్దిపల్లి మున్నూరు కాపు సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి 10 లక్షల ఆర్థిక సహకారం అందించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను బద్దిపల్లి గ్రామ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యుడి నిధుల నుండి ఆర్థిక సహాయం అందజేస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బద్దిపల్లి మున్నూరు కాపు సంఘ నాయకులు వారి గ్రామ సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా సంఘ భవన నిర్మాణానికి నిధులను ప్రకటించిన మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలియజేసి వారిని ఘనంగా సన్మానించారు ఇట్టి సమావేశంలో డాక్టర్ మంగళారపు సునీల్, రాచమల్ల కరుణాకర్, రాచమల్ల సత్యనారాయణ,పోర్తి మల్లారెడ్డి, పోర్తి అనిల్, రాచమల్ల సంజీవ్, కోల ప్రభాకర్, పెరుక శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఇంటికొకరు సీపీఆర్ శిక్షణ తీసుకోండి

సీపీఆర్ పై డాక్టర్ శ్రీనివాస్ చేస్తున్న సేవలు అమూల్యం

డాక్టర్ రామక శ్రీనివాస్‌ను అభినందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

సీపీఆర్ పై రూపొందించిన పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి

కరీంనగర్, జూలై 16(వాయిస్ టుడే): అకస్మాత్తుగా గుండె ఆగి పడిపోయిన వ్యక్తిని చేతులతో చాతీ మర్దన చేసి తిరిగి బతికించే సీపీఆర్ (కార్డియో పల్మొనరీ రీససిటేషన్) ప్రక్రియపై గత మూడు దశాబ్దాలుగా అవిశ్రాంతంగా శిక్షణ ఇస్తూ,ఎన్నో అవార్డులు అందుకున్న డాక్టర్ రామక శ్రీనివాస్ సేవలు అద్భుతమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. సీపీఆర్ ద్వారా ఎంతోమంది ప్రాణాలను నిలిపిన డాక్టర్ శ్రీనివాస్ ధన్యజీవి అని పేర్కొన్నారు. ప్రస్తుతం గుండె పోటు మరణాల సంఖ్య ఎక్కువైన నేపథ్యంలో ప్రతి ఇంటికి కనీసం ఒక్కరైనా సీపీఆర్ ప్రక్రియపై శిక్షణ తీసుకోవాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి వచ్చిన డాక్టర్ శ్రీనివాస్ కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిశారు.సీపీఆర్ పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా రూపొందించిన స్టాంప్ ని కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరింప జేశారు.ప్రజలలో అవగాహన కల్పించేందుకు సీపీఆర్ పై పోస్టల్ స్టాంప్ ని ముద్రించడం నిజంగా అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ అకస్మాత్తుగా గుండె ఆగి పడిపోయిన వ్యక్తిని సాధారణంగా ఎవరైనా ఆసుపత్రికి తీసుకెళ్లడంలో ఏమాత్రం ఆలస్యమైనా చనిపోయే ప్రమాదముందన్నారు.కానీ గుండె ఆగిపోయి పడిపోయిన వెంటనే సీపీఆర్ చేస్తే రోగి లేచే అవకాశముందని,తర్వాత తీసుకుపోతే సకాలంలో వైద్యం అంది బతికుతారని చెప్పారు.ఈమధ్య కాలంలో గుండెపోటు మరణాలు చాలా ఎక్కువ అయ్యాయని, ఆహారపు అలవాట్లు,సమస్యలు, మానసిక ఒత్తిడి వంటి కారణాలే ప్రధాన కారణమని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ఇంటికి ఒకరు సిపిఆర్ లో శిక్షణ తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కపిలవాయి రవీందర్ తోపాటు పలువురు పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఎం.ఎస్.ఆర్ సతీమణి మరణం ఎంతో బాధించింది

వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

మాజీ మేయర్ సునీల్ రావు

కరీంనగర్, జూలై 16(వాయిస్ టుడే): పి.సి.సి. మాజీ అధ్యకులు, మాజీ మంత్రి వర్యులు,కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు, కరీంనగర్ మాజీ శాసన సభ్యులు,సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నటువంటి స్వర్గీయ ఎం సత్యనారాయణ రావు యొక్క భార్య సుగుణాదేవి మరణం పట్ల నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను అన్నారు.స్వర్గీయ ఎం.ఎస్.ఆర్ రాజకీయాల్లో ఎంతో గొప్ప విజయాలను సాధించడం లో మూడు సార్లు పార్లమెంట్ సభ్యులుగా, శాసన సభ్యులుగా,ఆర్టీసీ చైర్మన్ గా, ఏ.ఐ. సి.సి ప్రధాన కార్యదర్శిగా చేసిన స్వర్గీయ ఎం సత్యనారాయణ రావుకి చేదోడు వాదోడుగా ఉంటూ, ప్రతీ విషయాల్లో వారికి అండ దండగా,జీవిత భాగస్వామిగా వారు కీలక పాత్ర పోషించేలా చూస్తూ వారి ప్రతీ విజయం లో వెన్నంటే ఉన్న మంచి మనసున్న గుణవంతురాలు. సుగుణా దేవి వారి మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంభ సభ్యులకు తగిన మనోధైర్యం కలగాలని ఆ భగవంతుణ్ణి మనసార కోరుకుంటున్నాను అన్నారు.

జీవితంపై విరక్తితో వృద్ధుడి ఆత్మహత్య

రామకృష్ణాపూర్ జూలై 16 (వాయిస్ టుడే): జీవితంపై విరక్తితో ఉరివేసుకొని వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల మేరకు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గద్దెరాగడి లోగల సాయికుటీర్ లో నివాసం ఉండే చింతల సుధాకర్ (71) తరచూ మద్యం తాగుతూఇంట్లో కుటుంబ సభ్యులతో గొడవపడేవాడని, ఇంట్లో కుటుంబ సభ్యులతో సరిగా మాట్లాడకుండా ఉండేవాడని, మానసికంగా ఒంటరి అనే ఆలోచనతో జీవితంపై విరక్తి చెంది ఉరేసుకున్నాడు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్సై తెలిపారు.

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాలతో కదిలిన రైల్వే అధికారులు

ఉప్పల్, జమ్మికుంట రైల్వే స్టేషన్ లను సందర్శించిన సౌత్ సెంట్రల్ రైల్వే అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్ గుప్త.

ఉప్పల్ ఆర్ఓబి పనుల పురోగతిపై సమీక్ష సత్వరం పూర్తి చేసేలా చర్యలు.

బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉప్పల్, జమ్మికుంట రైల్వే స్టేషన్ సమస్యలపై వినతి



కరీంనగర్, జూలై 16(వాయిస్ టుడే): కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాలతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రైల్వే సమస్యల పరిష్కారం కోసం అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు ఉప్పల్, జమ్మికుంట రైల్వే స్టేషన్లను సౌత్ సెంట్రల్ రైల్వే అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గుప్తా సందర్శించారు.ఆయా రైల్వేస్టేషన్లో ప్రధానంగా నెలకొన్న సమస్యలపై , ఇతర అభివృద్ధి కార్యక్రమాల పై ఆరా తీసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఉప్పల్ ఆర్ఓబి పనుల పురోగతిపై, సత్వర పూర్తి కోసం చేపట్టాల్సిన చర్యలపై గుప్తా రైల్వే అధికారులకు , గుత్తేదారుకు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా జమ్మికుంట ఉప్పల్ ఆర్ఓబి పనుల జాప్యంపై ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రైల్వే అధికారులపై అసహనం,ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రోజున కేంద్ర మంత్రి బండి సంజయ్ దక్షిణ మధ్య రైల్వే జిఎం సంజయ్ కుమార్ శ్రీవత్సవ, డీజీఎం ఉదయ్ నాథ్ లకు ఫోన్ చేసి ఉప్పల్ ఆర్ఓబిపై మాట్లాడారు. ఆ క్రమంలోనే సౌత్ సెంట్రల్ రైల్వే అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్ గుప్తా ఉప్పల్ రైల్వే స్టేషన్ ను సందర్శించి, ఆర్ఓబి పనుల పూర్తి కోసం చర్యలకు ఉపక్రమించారు .ఆర్ఓబీ పనుల్లో కీలకమైన ట్రాక్ పై గడ్డర్ల బిగింపు కోసం రైళ్ల రాకపోకలను రాకపోకలను నిలపాల్సి ఉన్నందున ,పనులు చేపట్టే రోజున దాదాపు 6 గంటల పాటు లైన్ బ్లాక్ ఇచ్చేందుకు వీలు కల్పిస్తూ దక్షిణ మధ్య రైల్వే మంగళవారం రోజున కీలక నిర్ణయం తీసుకుందని గుప్త తెలిపారు.ఉప్పల్ ఆర్ఓబి పనుల్లో కీలకమైన గడ్డర్లను సురక్షితంగా పైకి లేపి బిగించేందుకు వీలుగా అధిక సామర్థ్యం కలిగిన క్రేన్లను చెన్నై నుంచి తెప్పించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణంలో ప్రధానంగా గుత్తేదారిపై సిబిఐ కేసు కారణంగా ఆలస్యమైందని, మిగతా పనుల ఆలస్యానికి గల కారణాలను గుర్తించడం జరిగిందని,కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాలతో వేగవంతంగా పనులు పూర్తి చేయడానికి రైల్వే శాఖ తగిన చర్యలు చేపట్టిందని రైల్వే అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ , జమ్మికుంట రైల్వే స్టేషన్ ల పరిధిలో పలు సమస్యలను పరిష్కరించాలని సౌత్ సెంట్రల్ రైల్వే అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్ గుప్తాకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్,హుజూరాబాద్ పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు, మండల అధ్యక్షులు రాముల కొమురయ్య, జమ్మికుంట మండల అధ్యక్షులు సంపత్ రావు,నర్సింహా రాజు పాల్గొన్నారు

విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 16: వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బూరుగుపల్లి ప్రాథమిక పాఠశాలలో బహుమతుల ప్రధానం.....బోయిన్ పల్లి మండలం బూరుగుపల్లి గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని ,విద్యార్థులకు ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యం లో బహుమతుల ప్రదానం చేశారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి ప్రధమ బహుమతి మెమెంటో, నోట్ బుక్ ,పెన్ ,ద్వితీయ, తృతీయ బహుమతి గెలుపొందిన వారికి కూడా మెమెంటో,నోట్ బుక్ ,పెన్ అందజేశారు. పాల్గొన్న ప్రతి విద్యార్థిని విద్యార్థికి నోట్ బుక్, పెన్ను అందచేశారు. ఈ సందర్భంగా ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ యొక్క ప్రాముఖ్యతను వారు భారత దేశ స్వాతంత్ర ఉద్యమం లో దేశం కోసం ఏ విధంగా పనిచేశారు తెలియజేయడం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు నేతాజీ ,అంబేద్కర్ ,స్వామి వివేకానంద, లాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో గాను కృషి చేశారని స్వాతంత్రం తీసుకురావడం లో ఆయన పాత్ర దేశ ప్రజలు మరువలేరని అని అన్నారు. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టిన మహోన్నత పోరాట ధీరుడు నేతాజీ అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆత్మీయ స్వచ్ఛంద ప్రధాన కార్యదర్శి బోయిని వేణు యాదవ్,ఉపాధ్యక్షులు ఎడ పల్లి వంశీ,నాయకులు గణేష్,అనిల్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో ఇద్దరు నిందుతుల అరెస్ట్, రిమాండ్‌కి తరలింపు

250 గ్రాముల గంజాయి,రెండు మొబైల్ ఫోన్స్ స్వాధీనం.

అక్రమంగా గంజాయి సేవించిన, క్రయవిక్రయాలు జరిపిన,కఠిన చర్యలు తప్పవు.

వివరాలు వెల్లడించిన వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్.

గంజాయి నిందుతుల వివరాలు.
1.వేముల శ్రీనివాస్, R/o సుల్తానాబాద్. 2.,వేముల విజయ లక్ష్మీ R/o సుల్తానాబాద్.

అక్రమంగా నిషేధిత గంజాయి వికరిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ తెలిపారు ఆయన తెలిపిన వివరాలు ప్రకారం సుల్తానాబాద్ కి చెందిన వేముల శ్రీనివాస్,వేముల విజయ లక్ష్మీ అనే భార్యాభర్తలు మహారాష్ట్రలోని చంద్రపూర్ నుండి గంజాయి కొనుగోలు చేసి గంజాయికి అలవాటు పడిన వారికి ఎక్కువ ధరలకు అమ్ముతూ వాటితో జల్సాలు చేస్తుండేవారు.సిరిసిల్ల జిల్లాలో గ్రానైట్ కార్మికులకు ఎక్కువ రేటుకు గంజాయి అమ్ముయున్నారని అందులో భాగంగా బుధవారం బోయినపల్లి మండలం కోరేం గ్రామశివారుకి వస్తున్నారన్న సమాచారం మేరకు బోయినపల్లి ఎస్.ఐ తన సిబ్బందితో అక్కడికి వెళ్లగా అనుమానాస్పదముగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా వారివద్ద 250 గ్రాముల గంజాయి దొరకగా గంజాయి తో పాటు రెండు మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. అక్రమంగా గంజాయి సేవించిన, క్రయవిక్రయాలు జరిపిన,కఠిన చర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు. యువత డ్రగ్స్ భారినపడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు ,నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ గంజాయి రవాణాపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపారు.జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి సమాచారం అందించి గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.

"ఇంగ్లీష్ క్లబ్" ఏర్పాటులో చల్లూరు జడ్పీహెచ్ఎస్ ఆదర్శనీయం

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో "ఇంగ్లీష్ క్లబ్" ఏర్పాటుకు చర్యలు

"బుధవారం బోధన"లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

వీణవంక జూలై 16 (వాయిస్ టుడే): విభిన్న రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆదర్శనీయమని, ఆంగ్లంలో పట్టు సాధించేందుకు ఇక్కడ ప్రారంభించిన ఇంగ్లీష్ క్లబ్ ను జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. వీణవంక మండలం చల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "బుధవారం బోధన" కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, పెయింటింగ్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. అనంతరం " బుధవారం బోధన" కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రంగాల్లోనూ తీర్చిదిద్దేందుకు చల్లూరు పాఠశాల ఉపాధ్యాయ బృందం తీసుకున్న చర్యలను అభినందించారు. ఇక్కడి విద్యార్థి ప్రపంచ వేదిక టెడ్ హెడ్ కార్యక్రమానికి ఎంపికవడం పట్ల అభినందించారు. వినూత్న రీతిలో జడ్పీహెచ్ఎస్ చల్లూరు పేరుతో వార్త ఛానల్ ప్రారంభించడాన్ని అభినందించారు. ఇలాంటి వినూత్న ఆలోచనలను ప్రతి పాఠశాలకు చేరవేయాలని, అన్ని పాఠశాలల్లోనూ ఇలాంటి విధానాలు అమలు చేయాలని అన్నారు. బుధవారం బోధన కార్యక్రమం అన్ని పాఠశాలల్లోనూ అమలు చేస్తున్నామని, ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పాఠాలను ఉపాధ్యాయుల సమక్షంలో మరింతగా నేర్చుకోవచ్చని తెలిపారు. చల్లూరు పాఠశాలలో "ఇంగ్లీష్ క్లబ్" ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థిని ఆంగ్ల విద్యలో పట్టు సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నారని, జిల్లా వ్యాప్తంగా ఇంగ్లీష్ క్లబ్ లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. చల్లూరు విద్యార్థులు రూపొందించిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పెయింటింగ్స్ ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని, ఈ ఎగ్జిబిషన్ ను తల్లిదండ్రులకు కూడా చూపించాలని అన్నారు. విద్యాశాఖ వివిధ కార్యక్రమాలపై విద్యా వాహిని యూట్యూబ్ ఛానల్ ని ఏర్పాటు చేశామని, ఈ ఛానల్ లో ప్రభుత్వ పాఠశాల కార్యక్రమాలు వీక్షించవచ్చని తెలిపారు. విద్యార్థులకు సందేశాత్మక చిత్రాలు చూపిస్తూ వాటిపై రివ్యూ రాయించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శోభారాణి, తహసిల్దార్ రజిత, ఎంపీడీవో శ్రీధర్, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సంపత్ కుమార్ చారి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలన

వీణవంక మండలం చల్లూరులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. లబ్ధిదారు ఐలవేణి స్వరూప కుటుంబ సభ్యులతో మాట్లాడి నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసుకోవాలని నిర్మాణం దశను బట్టి వెంట వెంటనే ప్రభుత్వం నుండి సొమ్ము చెల్లిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రజిత, ఎంపీడీవో శ్రీధర్ ఉన్నారు.

హాస్టల్ వార్డెన్ శ్రీధర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

ఎస్సీ హాస్టళ్లలో అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తున్న హాస్టల్ వార్డెన్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కోర్సా ధనుష్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 16: ములకలపల్లి ఎస్సీ బాయ్స్ హాస్టల్లో ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ విద్యార్థులను వేధించిన వార్డెన్ శ్రీధర్ ను తన స్నేహితులు ఇద్దరిని వెంటనే అరెస్ట్ చేయాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కోర్సా ధనుష్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ సంక్షేమ హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఎస్సీ బాయ్స్ హాస్టల్ రెండో అంతస్తు బిల్డింగులో హాస్టల్ వార్డెన్ తన స్నేహితులతో ఇద్దరు వ్యక్తుల తో కలిసి మద్యం బాటిల్ తీసుకొచ్చి మద్యం సేవించి సౌండ్ బాక్స్ పట్టుకోని పెద్ద పెద్ద గా చిందులు,గంతులు, డ్యాన్స్ వేస్తూ విద్యార్థులకు ఆటంకం కలిగిస్తు విద్యార్థులపై బెదిరింపులకు పాల్పడిన హాస్టల్ వార్డెన్ తన స్నేహితులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ సంక్షేమానికి బియ్యం కోడిగుడ్లు పప్పు ఇతర సామాగ్రిని బయట షాపులలో అమ్ముకుంటూ మద్యం సేవించి వచ్చి విద్యార్థులతో వెట్టి చాకిరి చేపించుకుంటూ విద్యార్థులకు సరైన భోజనం పెట్టలేదని విద్యార్థులు క్రమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. మద్యం సేవించి మద్యం మత్తులో విద్యార్థులపై విచ్చక్షణ రహితంగా ప్రవర్తించిన వార్డెన్ శ్రీధర్ తన స్నేహితులు ఇద్దరి వ్యక్తుల పై విద్యా హక్కు చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో మద్యం పాల్ గుట్కా సిగరెట్ వంటి మత్తు పదార్థాలతో ప్రతిరోజు హల్చల్ చేసేవారని విద్యార్థులు తెలుపుతున్నారని అన్నారు. పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించాల్సింది పోయి విద్యార్థులతో మద్యం సీసాలు తెప్పించుకోవాడం ఏమిటని ప్రశ్నించారు. వార్డెన్ శ్రీధర్ తన స్నేహితులు ముగ్గురు కలిసి విద్యార్థులను అసభ్యకరంగా బూతులు తిడుతూ మేము చెయ్యకపోతే చంపేస్తామంటూ బెదిరిస్తూ చిన్నారులను భయభ్రాంతులకు గురి చేశారని విద్యార్థులు మా దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. మద్యం మత్తులో విద్యార్థులను ర్యాగింగ్ పేరుతో ఇబ్బందులకు గురి చేసే వారిని వినకపోతే కర్రలతో కొట్టేవారని విద్యార్థులు తెలుపుతున్నారని అన్నారు. ఇన్ని రోజులపాటు విద్యార్థులు భయం గుప్పెట్లో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ చదువుతున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు మాట వినకపోతే భయభ్రాంతులకు గురి చేసే వారని లేకపోతే చంపేస్తామంటూ బెదిరించేవారని విద్యార్థులు తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆత్మవిశ్వాసంతో పిల్లలను హాస్టల్లో చేర్పిస్తే తల్లిదండ్రులుగా వివరించాల్సిన వార్డెన్ కషాయవాడిగా ప్రవర్తిస్తే విద్యార్థులు ఏమైపోవాలని ప్రశ్నించారు. హాస్టల్లో అసాంఘిక కార్యకలాపాలు సాగించిన హాస్టల్ సామాగ్రిని అక్రమంగా అమ్ముకున్న వార్డెన్ తో పాటు తన స్నేహితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను సమీకరించి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాటి దివ్య,అపూర్వ,మంగరాజు, అభిలాష్,రావుల్, అన్వేష్, నిఖిల్, సుజిత్, తదితరులు పాల్గొన్నారు.



అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మ మహోత్సవాలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 16: 16 -7-2025 బుధవారం నుండి 20-7-2015 ఆదివారం వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణం బూడిదగడ్డ బస్తిలో శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారు 1963 సంవత్సరంలో పాశి కులస్తులచే ప్రతిష్టింపబడి 1955 సంవత్సరం నుండి శ్రీ నరేంద్ర భవాని స్వామి వారి ఉపవాస బలంతో దినదిన ప్రవర్ధమానంగా వెలువందుతూ భక్తుల పాలిట కొంగుబంగారమై వెలసిల్లే చల్లని తల్లి శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారు ప్రతి సంవత్సరం వార్షికముగా నిర్వహించే ఆషాడ మాస బోనాల జాతర భక్తుల సహాయ సహకారంతో అత్యంత వైభవముగా జరిపించుటకు అమ్మవారి ఆజ్ఞగా నిశ్చయించడం అయినది కావున భక్త మహాశయులందరూ బోనాల జాతర ఉత్సవములు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిరోజు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి మీ శక్తి కొలది ధన ద్రవ్య వస్తు సంపూర్ణ సహకారం అందించి అమ్మవారు అనుగ్రహమును పొంది తరించగలరని కాశి ఉపాసకులు శ్రీ నరేంద్ర బావని స్వామి అన్నారు 16 తారీఖున శ్రీ ఉప్పలమ్మ కొలువు 17 తారీఖున మైసమ్మ కొలుపు 18 తారీఖున శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి రథోత్సవం 19 తారీఖున శ్రీ బడారి దుర్గమ్మ దేవి కొలువు 20వ తారీఖున మహా చండి హోమం ఈ కార్యక్రమాలు అన్నిటికి భక్త మహాసేయులు పాల్గొని దేవుని ఆశీస్సులు పొందాలని శ్రీ నరేంద్ర భవాని స్వామి అన్నారు

క్రీడా విజేతలకు బహుమతులు

మున్సిపల్ ఉద్యోగులకు ఆటల పోటీలు

హుజూర్ నగర్ జులై 16 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ మున్సిపాలిటీ 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ అధికారులకు సిబ్బంది కి స్వచ్ఛత క్రీడా పోటీలు నిర్వహించారు. స్తానిక ఎన్ఎస్పి క్యాంప్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన క్రికెట్, కబడ్డీ పోటీలలో ఉద్యోగులు కార్మికులు పోటా పోటీగా తలపడ్డారు. గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులకు పర్యావరణం పరిశుభ్రత చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, ఎఈ వినోద్, శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ గ్రీన్ వుడ్ పాఠశాల కరస్పాండెంట్ మరెడ్డి, పీఈటీ లు జనార్దన్ రెడ్డి, దేవిశెట్టి రవి కిరణ్, మైసయ్య, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఆర్పీలు, విద్యార్థులు పాల్గొన్నారు .



గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

మండల వైద్యాధికారి డా. వేణుగోపాల్

హుజూర్ నగర్ జులై16 (వాయిస్ టుడే ప్రతినిధి): గర్భిణీలు బాలింతలు డాక్టర్ల సలహా మేరకు సరైన పౌడికాహారం తీసుకోవాలని మండల వైద్యాధికారి డా. వేణుగోపాల్ అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని అంగన్వాడీ కేంద్రం- 5 లో బుధవారం గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి గర్భిణీ డెలివరీ అయ్యేంతవరకు ఆరోగ్య కార్యకర్త సూచన మేరకు క్రమం తప్పకుండా టీకాలు వేయించుకోవాలని అంగన్వాడీ సెంటర్ లో ఇచ్చే పౌష్టికాహారాన్ని స్వీకరించాలన్నారు. తల్లి బిడ్డ క్షేమంగా ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ సీహెచ్ఓ సుమిత్ర, లింగగిరి సీహెచ్ఓ పద్మ, సిబ్బంది శ్రీనివాస్ అంగన్వాడి టీచర్ ఆకుల రజిని ఎఎమ్ఎన్ లు లలిత, ప్రశాంతి ఆశావర్కర్లు జ్యోతి సుజాత నిర్మల సుశీల కేంద్రం పరిధిలోని గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై పిఆర్ టీ యూ నిరంతర కృషి

హుజూర్ నగర్ జులై 16 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉపాధ్యాయ సమస్యలపై పి ఆర్ టీ యూ ఉపాధ్యాయ సంఘం నిరంతర పోరాటాలు చేస్తుందని ఆ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ అన్నారు. బుధవారం హుజూర్ నగర్ పిఆర్ టీ యూ మండల శాఖ ఆధ్వర్యంలో స్తానిక ఎన్ఎస్పి క్యాంప్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్ టీయూ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేముల శ్రీనివాస్, అంకతి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టి ఉపాధ్యాయు లకు పిఆర్ టీయూ సభ్యత్వాలను అందించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్, నేడు ప్రభుత్వం చేపడుతున్న టీచర్ల వర్క్ అడ్జస్ట్మెంట్ పై ఉపాధ్యాయులకు సందేహాలకు స్పష్టంగా వివరణ ఇవ్వడం జరిగింది. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పిఆర్టియు సంఘం ముందుంటుందని, డిఏ, జిపిఎఫ్ బిల్లులు త్వరితగతిన సాధించడానికి పిఆర్ టీ యూ రాష్ట్ర సంఘం ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి సమస్య సాధనకు కృషి చేస్తుందన్నారు. సిపిఎస్ రద్దు, ఉపాధ్యాయులకు హెల్త్ స్కీమ్ అందుబాటులోకి తేవడానికి ప్రయత్నం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ, భూక్య శ్రీను నాయక్ పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, బ్రహ్మారెడ్డి వెంకటరెడ్డి, భవాని, జయమ్మ పతాంజలిశాస్త్రి వెంకటేశ్వరరావు, కెవి సత్యనారాయణ, రవి ప్రియాంక, అనూష, నాగలత తదితరులు పాల్గొన్నారు.

బోనాల పండుగ ఉత్సవాలలో విద్యార్థులు

వాగ్దేవి పాఠశాలలో బోనాల ఉత్సవాలు

హుజూర్ నగర్ జులై 16 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలోని వాగ్దేవి పాఠశాలలో బుధవారం బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బోనాల ఉత్సవాల్లో విద్యార్థులు వివిధ వేషధారణలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక ఐన బోనాల సంబరాలలో అలరించారు. పిల్లల్లో భక్తి భావం పెరిగి వాళ్ళు మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన పెంపొందించుకుని ఎల్లవేళల వాటిని కాపాడుకోవాలని పాఠశాల కరెస్పాండెన్స్ జాల జ్యోతి బాబు, ప్రిన్సిపాల్ గంగాధర్ లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగలక్ష్మి, మౌనిక, స్వతంత్ర, కళ్యాణి, ఉపేంద్ర, గృహ లక్ష్మీ, సునీత, పుష్ప, ఇంద్రజ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

హుజూర్ నగర్ జులై 16 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీ19 వ వార్డ్ కు చెందిన జాల సరిత %ఎ/శ% జలా ప్రకాష్ వల్లపుదాసు రమేష్ వల్లపుదాసు ఆరాధ్య వారికి అనారోగ్య కారణాల వల్ల ప్రైవేటీట్ హాస్పటల్ లొ చాలా ఖర్చు కావడం వల్ల వారు సీఎం సహాయనిధి కీ దరకస్తూ చేసుకోగా . భారీ నీటి పారుదల శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ నలమదా ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారం తో నీరు పేదలకు అండగా ఉండాలని సీఎం సహాయనిది ద్వారా వారికి చెక్కులు మంజూరు చేయడం జరిగింది ఈ చెక్కులను హుజూర్ నగర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిక్యాంప్ ఆఫీసులో హుజుర్ నగర్ నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సైదా మరియు కాంగ్రెస్ పార్టీ 19 వ వార్డ్ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ వల్లపుదాసు యల్లమ్మ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా జలా సరితాకు 24000, వేలు వల్లపుదాసు ఆరాధ్యకు 25000, వేలు మరియు వల్లపుదాసు రమేష్ 25000 వేల,చెక్స్ ను ఆందించడం జరిగింది ఈ సందర్భంగా షైక్ సైదా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వల్లనే తెలంగాణ రాష్ట్రము అభివృద్ధి చెందుతుందిఅన్నారు ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రవేశ పెట్టిన పేదలకు సన్నబియ్యం రేషన్ కార్డు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ కీ గేమ్ చేంజర్ గా పనిచేస్తుంది అని అన్నారు అదేవిధంగా.19 వవార్డ్ లొ ప్రజలకు మౌలిక వసతులు కలిపించుడం లొ వార్డ్ అధ్యక్షులు వల్లపుదాస్ కృష్ణ గౌడ్ ఎల్లపుడు అందుబాటులో వుంటారని వార్డ్ ప్రజలకు ఏ ఆపద వచ్చిన తన వంతు సాయం చేస్తాడని అన్నారు.

డి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

హుజూర్ నగర్ జూలై 16 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలో ఓప్రైవేట్ హాస్పిటల్ లో ఒక మహిళ పేషెంట్ కి గర్భసంచి ఆపరేషన్ కి, 0 ,పాజిటివ్ బ్లడ్ కావాలని డి ఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు కి ఫోన్ చేయటంతో బాబురావు వెంటనే స్పందించి పట్టణానికి చెందిన నాగుల్ మీరా కి ఫోన్ చేసి విషయం చెప్పడంతో వెంటనే కోదాడ బ్లడ్ బ్యాంక్ వెళ్లి రక్తం ఇవ్వటం జరిగింది అనంతరం బాబురావు మాట్లాడుతూ రక్తదానం సేవ మాత్రమే కాదు ప్రతి పౌరుడు బాధ్యతగా భావించాలి. సమయానికి రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. అలాంటి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేస్తే మానవత్వమే మీకు పాదాభివందనం చేస్తుంది... సాటి మనిషిని బ్రతికించాలనే దయా గుణం, సరిపడు ఆరోగ్యం ఉంటే చాలు రక్తదానం చేయవచ్చు అని అన్నారు నాగుల్ మీరా కి డిఎస్ఆర్ ట్రస్ట్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

స్మార్ట్ మీటర్‌లు బిగింపు వెంటనే ఆపాలి

సిపిఐ కార్యదర్శి రామచంద్ర జోషి

కృష్ణా జిల్లా ప్రతినిది(గన్నవరం): స్మార్ట్ మీటర్లు బిగింపును వెంటనే నిలిపివేయాలని గన్నవరం సిపిఐ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గన్నవరంలోని సిపియం కార్యాలయ లో స్మార్ట్ మీటర్ల పై సిపిఐ సిపి యం పార్టీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోషి మాట్లాడుతూ ట్రూ ఆఫ్ చార్జీలు ఇందన సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు 24, 25 సంవత్సరం మధ్యకాలంలో వినియోగదారులకు నుండి అదనపు వసూలు చేసిన 277 కోట్లు వెంటనే తిరిగి చెల్లించాలని గతంలో జగన్ ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లు పెడుతుంటే చంద్రబాబు నాయుడు గగోలు పెట్టి అధికారం ఇస్తే ఒక్క రూపాయి కూడా పెంచనని చెప్పిన చంద్రబాబు మోడీ మాటలు విని ప్రజలపై స్మార్ట్ మీటర్లు రూపంలో పెట్టటానికి సిద్ధపడ్డాడని విమర్శించారు. సిపిఎం కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ జగన్ చంద్రబాబు నాయుడు మోడీకి దాసోహం అయ్యారని, మోడీ చెప్పినట్లుగా చంద్రబాబు ప్రజలపై భారాలు మోపుతున్నాడని విమర్శించారు స్మార్ట్ మీటర్లు పేదలకు పెనుబారంగా మారుతుందని అలాగే రీఛార్జి రూపంలో ప్రజలను దోచుకుంటున్న ఆదాని స్మార్ట్ మేటర్ అయ్యే ఖర్చు వినియోగదారే భారించాలని స్మార్ట్ మీటర్లు కు అయ్యే ఖర్చు 16,000 వినియోగదారుడు భరించాల్సి వస్తుందని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు అండగా వామపక్ష పార్టీలు నిలవాలని అన్నారు. స్మార్ట్ మీటర్ల ప్రజలకు తెలియజేసి స్మార్ట్ మీటర్లు బిగించకుండా ప్రజల ద్వారా వ్యతిరేకించెల చెయ్యాలి అన్నారు. అలాగే ఈ నెల 20 న స్మార్ట్ మీటర్లు పై మండల సమావేశం పరిచి గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయలని సూచించరు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి తాతబ్బాయి అనుమోలు వెంకటేశ్వరావు సిహెచ్ రాజేశ్వరరావు సూరగని సాంబశివరావు రామకృష్ణ బాబావల్లి బడుగు మరియ దాసు సాంబయ్య సిపిఐ నాయకులు కట్టవరపు విజయరావు, కట్టవరపు మోహన్ రావు వెంగళ శివయ్య నందం బసవేశ్వరావు కట్టవరపు బెనర్జీ పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

రామకృష్ణాపూర్ జులై 16 (వాయిస్ టుడే): ఈనెల 20 న ఆదివారం బొక్కల గుట్టవద్ద గల గాంధారి మైసమ్మ దేవాలయంలో జరిగే బోనాల జాతర ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షించారు. బుధవారం జాతర పరిసరాలను మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి,క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ జి.రాజు పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అమ్మవారిని దర్శనం చేసుకునేలా, అలాగే జాతరకు వాహనాలలో వచ్చే భక్తులు వారి వాహనాలను నిర్దేశించిన ప్రదేశాలలో నిలిపే పార్కింగ్ ఏరియాలను పరిశీలించి స్థానిక ఎస్ఐ రాజశేఖర్ కు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు సత్తయ్య, జంగు, ఓంకార్, అఖిల్, ఆలయ నిర్వహణధికారి ,ఆలయ ప్రధాన కమిటీ సభ్యులు సత్తయ్య,సమ్మయ్య పాల్గొన్నారు.

నూతన సీసీ రోడ్డు శంకుస్థాపన

పాల్గొన్న బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజేయ్ యాదవ్

వాయిస్ టుడే న్యూస్, జులై 16 బోడుప్పల్ : బుధవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ లో 20 లక్షల నిధులతో నూతన సిసి రోడ్డు శంకుస్థాపన చేసిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, వారితో పాటు మేధ్చల్ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు కొత్త దుర్గమ్మ, పుడ్లకండ్ల జంగారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.